తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
02 జులై 2025
పేజీలు : 8

# అర్‌జీ-వన్‌లో జూన్‌లో 94శాతం బొగ్గు ఉత్పత్తి

- చర్చలతోనే పరిష్కారం..సమ్మెతో ఉత్పత్తికి విఘాతం..
- రూ.15.2 కోట్లతో షాపింగ్ నిర్మాణం..
- 318 సింగరేణి క్వార్టర్లు మంజూరు..
- విలేకరుల సమావేశంలో జనరల్ మేనేజర్ డి.లలిత్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్‌జీ-వన్ ఏరియాలో జూన్ నెలలో 94శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ అన్నారు.గోదావరిఖని ఆర్‌జీ-వన్ జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిడికె వన్ అండ్ 3 బొగ్గు గనిలో 17వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికిగాను 15,561 టన్ను లబొగ్గు ఉత్పత్తిని సాధించి మొత్తం 92 శాతం లక్ష్యాన్ని చేరుకుందన్నారు.జిడికె 2అండ్ 2ఎ బొగ్గు గనిలో 20 వేయిల టన్నుల ఉత్పత్తికి గాను 12,101 టన్నుల ఉత్పత్తి సాధించి మొత్తం 61 శాతం లక్ష్యాన్ని చేరుకుందన్నారు. జిడికె 11 వ బొగ్గు గనిలో ఒక లక్ష 7వేల 100 టన్నుల ఉత్పత్తికి గాను 68 వేల 908 టన్నుల ఉత్పత్తి సాధించి మొత్తం 59 శాతం లక్ష్యం సాధించిందన్నారు. జిడికె సిఎం ఓసిలో 2 లక్షల 70వేల టన్నులకుగాను 2 లక్షల 87వేల 354 టన్నుల ఉత్పత్తితో 106శాతం లక్ష్యాన్ని చేరుకుందని ఆయన పేర్కొన్నారు. నిండు వేసవిలో సింగరేణి కార్మికులకు ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా మంచినీటిని సరఫరా చేసామని జీఎం పేర్కొన్నారు.26 మందిని కారుణ్య నియమాల కింద ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. 24 మందికి గ్రాట్యుటీ ఇవ్వడం,21 మందికి సీఎంపిఎఫ్ ఇప్పించడం జరిగిందన్నారు. పట్టణంలో 23 కిలోమీటర్ల మేరకు రహదారుల నిర్మాణం సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు.జీడికే 11 ఇంక్లైన్ గనిలో సంజీవని అంబులెన్స్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఏరియా ఆసుపత్రిలో మందుల సరఫరాను మెరుగుపరచడం జరిగిందని అన్నారు. ప్రధాన చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో దాదాపు 35 మంది అమ్మాయిలు జాబ్‌కు సెలెక్ట్ అయ్యారని తెలిపారు.

జిఎంఆర్ కంపెనీతో సింగరేణి సంస్థకు ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. టూ వీలర్స్, త్రీ వీలర్స్ ఏసీ మెకానిజం రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మెగా జాబు మేళ ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని అన్నారు. దాదాపు 318 సింగరేణి క్వార్టర్లను నిర్మించడానికి సంస్థ ఒప్పుకుందన్నారు.15.2 కోట్ల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.మేడిపల్లి ఓసిబిలో పంపుడు స్టోరేజ్ ద్వారా 500మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేయడానికి టాటా కంపెనీ కూడా సుముకత వ్యక్తపరిచిందన్నారు. త్వరలో ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని వారి పిల్లలకు సంరక్షణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.సింగరేణి కార్మికుల సమస్యలను ప్రతినెల స్ట్రక్చర్ సమావేశాల్లో పరిష్కరిస్తున్నామని కూడా ఆయన తెలిపారు. జులై 9న జరగనున్న సమ్మె దేశవ్యాప్తంగా ఉన్న సమస్యలపై మాత్రమే జరుగుతుందన్నారు.ఆ సమ్మెలో సింగరేణిలో సమస్యలు పెద్దగా ఏమీ లేవన్నారు. సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు సింగరేణిలో సమ్మెలకు తావు లేకుండా చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకుంటామని ఆయన తెలిపారు.సింగరేణిలో ఉత్పత్తికి విఘాతం కలవకుండా చూడాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని జిఎం పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏజీఎం ఆంజనేయులు, డిజిఎం ఆంజనేయప్రసాద్, పర్సనల్ మేనేజర్,అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏజెంటు చిలుక శ్రీనివాస్, డీజీఎం జితేందర్ సింగ్,డీజీఎం వరప్రసాద్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సీనియర్ పిఓ జి హనుమంతరావు, అధికారి ఎన్.వేణు తదితరులు పాల్గొన్నారు.



# టాస్క్ సెంటర్‌ను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ రీజనల్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగ అవకాశాలను యువతకు అందించడంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని,యువత భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని, టాస్క్ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ,ప్లేస్‌మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మంగళవారం టాలీ విత్ జీఎస్టీ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు టాస్క్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిందని , కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన యువతకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. టాస్క్ ద్వారా అందించే కోర్సులు విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు పొందడంలో మేలైన మద్దతుగా నిలుస్తుందని అన్నారు.నిరుద్యోగ యువతీ యువకులు టాస్క్ అందించే శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, మీ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పోందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) :**
జిల్లాలో చేపట్టిన పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.అంతర్గం, పాలకుర్తి, మంథని, కమాన్ పూర్, ముత్తారం, రామగిరి మండలాల్లోని గ్రామాల్లో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనులకు సంబంధించి మిగతా 3లో

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా జాతీయ వైద్యుల , చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 01 (జనంసాక్షి)**
వైద్యసేవలు వెలకట్ట లేనివని సమాజాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఆదర్శప్రాయంగా నిర్వహించినటువంటి జాతీయ డాక్టర్స్ డే , చార్టెడ్ అకౌంటెంట్స్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవుడు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని గుర్తు చేస్తూ వైద్యుల వలన సమాజం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. ఆరోగ్యంగా ఉంటేనే కార్యకలాపాలను సజావుగా, సులభంగా, హుషారుగా కొనసాగింపగలుగుతామని వారు తెలుపుతూ ప్రతి ఒక్కరూ వైద్య వృత్తిని ఆదరించి అన్ని వేళల్లో గౌరవించాలని వారు సూచించారు. ప్రపంచాన్ని వణికించిన కరోనాన్ని సైతం జయించే విధంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అంకితభావంతో సేవలందించి నటువంటి డాక్టర్ల సేవలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యుని అవసరం ఉందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. బీసీ రాయి జయంతిని పురస్కరించుకుని నిర్వహించేటువంటి జాతీయ వైద్యుల దినోత్సవము మన భారతదేశంలో చాలా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, డాక్టర్లు చేసే సేవలను గుర్తించడానికి అనునిత్యం పాట పడుతున్న వారికి మర్యాదపూర్వకంగా ఈ వేడుకలను వేడుకగా నిర్వహించడం ఆనవాయితగా వస్తున్నదని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వైద్య వృత్తి పట్ల అవగాహన కల్పించడమే కాకుండా ఆ శాస్త్రంలో నైపుణ్యం పొందే విధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచ ఆర్థిక రంగానికి మూలస్తంబాలుగా నిలిచేటువంటి చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర చాలా అమూల్యమైనదని, వారు పోషించేటువంటి పాత్ర ద్వారా అన్ని దేశాలు ఆర్థికంగా కోవడమే కాకుండా ఆర్థికంగా సైతం పటిష్టం చేసుకుని భావితరాలకు అవసరం ఉండే విధంగా వనరులను సైతం సంరక్షిస్తారని చెప్పారు వారి సలహాలను పాటించిన వారికి అనేక లాభాలు చేకూరుతాయని వారు చెప్పారు. ఒకే రోజున చార్టెడ్ అకౌంటెంట్స్ , వైద్యుల దినోత్సవం నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని తెలుపుతూ వారు చేస్తున్న సేవలకు విచ్చేసిన వైద్యులకు, చార్టెడ్ అకౌంటెంట్స్ కు పూలమొక్కలను అందజేసి శాలువాలతో సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపచేసాయి. ఈ వేడుకలలో పలువురు డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్స్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాంతి హై స్కూల్‌లో వ్యాసరచన పోటీలు



**ఆర్మూర్,జూలై 1(జనంసాక్షి):** కాంతి హై స్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం వారి ఆధ్వర్యంలో "మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం నాతోనే ప్రారంభం అవుతుంది అనే విషయంపై వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు.డాక్టర్ ముత్యం రెడ్డి (డైరెక్టర్ వి ఆర్ హాస్పిటల్)విశిష్ట అతిథిగా,కాంతి హై స్కూల్ డైరెక్టర్ శశాంక్,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మ్యాక శ్రీకాంత్, సెక్రటరీ శ్రీమన్నారాయణ గౌడ్, ట్రెజరర్ విజయానంద్,పాస్ట్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్ ,ఎం జె ఎఫ్ మోహన్ దాస్,జ్ఞాని చావ్లా,శేఖర్,శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటి, రెండవ స్థానం సాధించిన విద్యార్థులను,ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఐదుగురు విద్యార్థులను లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. జాతీయ డాక్టర్ డే ని పురస్కరించుకొని కాంతి హై స్కూల్ డైరెక్టర్ శశాంక్,లయన్స్ క్లబ్ సభ్యులు కలిసి డాక్టర్ ముత్యం రెడ్డిని సన్మానించారు. డాక్టర్ వృత్తిలో వారి సేవలను కొనియాడుతూ,ఆర్మూర్ పరిసర ప్రాంత ప్రజలకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

### తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం

## జిల్లా అధ్యక్షునిగా కత్తెరపాక శ్రీనివాస్



**బోయిన్ పల్లి జులై 01 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిని పల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన ధూంధాం కళాకారుడు కత్తెరపాక శ్రీనివాస్‌ని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఇన్చార్జి సిద్దిపేట శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కత్తెరపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కళాకారులది కిలక పాత్ర అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులందరికీ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న,అనువోజు వెంకటేశం, నకరేకంటి కిరణ్,లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పొందుర్తి ధర్మేందర్, మాట్ల కుమార్, అశోక్, మహేందర్, శ్రీను, మిద్దె వినీత్ పాల్గొన్నారు.

## డాక్టర్లు, వైద్య సిబ్బందికి ఘన సన్మానం



**బాన్సువాడ జులై 01 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ 2005 ఆధ్వర్యంలో హన్మాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హకిమ్, డాక్టర్ మానస, ఆయుర్వేదిక్ డాక్టర్ నద, సూపర్వైజర్ పాపమ్మకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు వడ్ల నారాయణ చారీ అన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ వైద్యులు దేవుళ్లతో సమానమని, తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మ ఇస్తారని పేర్కొన్నారు. ప్రజలందరికీ నిస్వార్థంగా సేవలు అందించేది డాక్టర్లు మాత్రమేనని, వారి పై ఎటువంటి దాడులు చేయరాదని, ప్రతిఒక్కరు డాక్టర్లను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల అధ్యక్షులు వడ్ల శివరాం శ్రీను, ఉపాధ్యక్షులు గాంధారి నారాయణ, సిబ్బంది దినాకర్, పండరీ, రాంచందర్, బిందు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### మిసిమి విద్యార్థి జాతీయస్థాయి

## అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపిక




**కమ్మర్పల్లి01జులై(జనంసాక్షి) :** మిసిమి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఏనుగందుల సౌమిత్ జాతీయ స్థాయి అండర్ -19 ఫిఫ్టీ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం రోజున పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ తెలిపారు.గత నెలలో ఆసిఫాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఫిఫ్టీ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపిక లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సౌమిత్ జాతీయస్థాయి అండర్-19 పోటీలలో రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 10 నుండి 14వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ రాష్ట్రంలో జరిగే మూడవ జాతీయస్థాయి పోటీలలో రాష్ట్ర జట్టు తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచాలని విద్యార్థికి సూచించారు.ఈ సందర్భంగా పోటీల ఎంపికైన విద్యార్థి సౌమిత్‌ను వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవ్ ను పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ట్రాలీ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం



**ముత్తారం జులై 01(జనంసాక్షి) :** ముత్తారం మండలంలోని సాయిరాం ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ధరిమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ట్రాలీ యూనియన్‌ల నూతన కమిటీ నిర్వహించుకున్నారు. ఈ ఎన్నికలలో భాగంగా ట్రాలీ యూనియన్ మండల అధ్యక్షుడుగా అల్లం దేవేందర్, ఉపాధ్యక్షునిగా రాగుల మొగిలి, ప్రధాన కార్యదర్శులుగా కోళ్ల శ్రీను, దూర్సెట్టి కుమారస్వామిలను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల నుంచి ట్రాలీ కొనుగోలు చేసి ప్రజా అవసరాల కోసం ప్రతినిత్యం శ్రమిస్తున్న తోటి డ్రైవర్లకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.అంతేకాకుండా డ్రైవర్గా అనేక సేవలందించి అకాల మరణం పొందినట్లయితే యూనియన్ ద్వారా ఆర్థిక సాయం అందించడంలో ప్రత్యేక తీసుకుంటానని ఆయన తెలిపారు.

### సేమ్స్ ఒలంపియాడ్‌లో ప్రగతి

## పాఠశాల విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాల విద్యార్థులు సిమ్స్ ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా కే భవ్యశ్రీ , విద్వాన్ , సిహెచ్ కార్తికేయ స్టేట్ లెవెల్ లో ర్యాంకులు సాధించగా వారిని హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు అరకాల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.తమ ఫౌండేషన్ ఉన్నత ప్రమాణాలతో కూడిన పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు అన్ని రకాల పోటీ పరీక్షలను తట్టుకునేలా సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను శాలువతో సత్కరించి మెమెంటులతో పాటు నగదు బహుమతిని అందజేశారు.వీరిని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో కూడా ఘనంగా సన్మానించారు.ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

### అఖిలభారత సమ్మెలో పాల్గొంటామని

## అంగన్వాడీల సమ్మె నోటీస్



**మంథని, (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26, 000 నిర్ణయించాలని పర్మినెంట్ చేయాలని ఎనిమిది గంటల పని విధానం ఉండాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికై జులై 9న జరిగే అఖిల భారత సమ్మెలో మంథని ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొంటారని మంగళవారం ఐసిడిఎస్ అధికారులకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి జ్యోతి సిఐటియు జిల్లా నాయకుడు బూడిద గణేశ్ పాల్గొన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం వల్ల అంగన్వాడీలు సమస్యలపై అడిగే హక్కును కూడా కోల్పోతారని చట్టబద్ధత చట్టబద్ధ సౌకర్యాలకు అంగన్వాడీలను దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు దేశవ్యాప్తంగా జరిగే ఈ సమ్మెలో అంగన్వాడీలు పాల్గొనడం ద్వారా హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

### ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులతో

## సమావేశమైన అధికారులు



**పెద్ద కొడప్గల్ జూలై 01 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించాలని పెద్ద కొడప్గల్ మండలం ప్రత్యేక అధికారి కిషన్ సూచించారు. మంగళవారం కాస్లాబాద్, వడ్లం గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులతో సమావే శమైనారు. లబ్ధిదారులు త్వరగా ముగ్గు (మార్కింగ్) వేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే స్థానిక అధికారులకు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, లబ్ధిదారులు ఉన్నారు.

### తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ

## చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**నిజాంసాగర్ జూలై 1( జనంసాక్షి ) :** మహమ్మద్నగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అకస్మాత్తుగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరిగే పనితీరును ఆమె సమీక్షించారు. భూభారతి పోర్టల్ ద్వారా భూముల డిజిటల్ నమోదు, పటాలు, రైతుల వివరాలు తదితరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రతి రైతుకు భూమిపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ గ్రామాల్లో భూభారతి సమాచారం సక్రమంగా ఉండాలి. అధికారులు తమ విధులను పక్కాగా నిర్వహించాలి" అని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు కలిగే ఇబ్బందులు, ఫిర్యాదుల పరిష్కారాల పై కూడా ఆమె సమీక్షించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సవాయ సింగ్, డిప్యూటీ తహసిల్దార్ శరత్ కుమార్,ఆర్ ఐ పండరీ, ఉన్నారు.

### పాచక వృత్తిలో కొనసాగి పదవి విరమణ

## పొందిన వానమామలై లోకాచార్యులు

- లోకాచార్యులు దేవస్థానం కు చేసిన సేవలు మరువలేనివి
- ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, జులై 1 (జనంసాక్షి) :** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము నందు గత 25 సంవత్సరాల నుండి పాచక వృత్తిలో కొనసా గుతున్న వానమామలై లోకాచార్యులు సోమవారంతో పదవి కాలం ముగియడ ముతో మంగళవారం పదవి విరమణ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాణాధికారి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మ న్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ వానమామలై లోకాచార్యులు 25 సం వత్సరాల నుండి దేవస్థానంకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం పూల మాలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమి టి సభ్యులు రవి కిరణ్, పరమేశ్వర్, శ్రీనివాస్, కిషన్ రెడ్డి, రాజేందర్, చిరంజీవి, మల్లేష్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధూకర్ రెడ్డి. తిరుపతి రెడ్డి, నాగరాజు ఆలయ అర్చకులు శ్రీ శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ శర్మ దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు 32 కల్యాణ లక్ష్మి చెక్కులు

## పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట్,జులై1(జనంసాక్షి):** మండలంలోని అక్కంపల్లి తాండూర్ గ్రా మాలలో కల్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మద న్ మోహన్ రావు ఆదేశానుసారం లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కు లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు.మండలంలో ఆయా గ్రామాలకు 32 కల్యాణ లక్ష్మి చెక్కులు 32 లక్షల 3712 రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.దీనితో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దేవకుమార్,ఎండి హైమద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

చేపట్టిన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనుల పూర్తి కు దృష్టి సారించాలని అన్నారు. ఫిబ్రవరి నెలలో మంజూరు చేసిన ఇంట్రా పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులలో ఇండ్లకు పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు చేరేలా చూడాలని అన్నారు.కాంట్రాక్టర్ లో వెంటపడి పనులు త్వరగా అయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులు రివ్యూ చేపట్టాలని అన్నారు.మంథని ప్రాంతంలో త్రాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులు గురించి గ్రామాల వారీగా నివేదిక తయారుచేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా కాకుండా పాత గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల ద్వారా ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల జాబితా తయారు చేసి వాటి పునరుద్ధరణ అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.వర్షాకాలం నాలుగు నెలల పాటు నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. డ్రైనేజీ సమీపంలో ఉన్న త్రాగునీటి లైన్ల భారీ వర్షాల సమయంలో మిక్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ లకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి సంక్షేమ హాస్టల్ వద్ద త్రాగునీటి సరఫరా పరిస్థితులను మిషన్ భగీరథ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు నీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేకుండా క్రమశిక్షణ చర్యల పేరిట చేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి

**- పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్**



**పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) :** ఎలాంటి ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు, క్రమశిక్షణ పేరుతో చేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్ డిమాండ్ చేశారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి కి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖకు సవాలు విసిరారు. పెద్దపల్లి ప్రెస్ భవన్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన అనుచరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేసిన అక్రమాలపై, సంఘానికి అతను చేస్తున్న అన్యాయంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 6 డిఏలు పెండింగ్, పిఆర్సి ఆలస్యం, సర్వీస్ రూల్స్ మూలన పడ్డ సమయంలో సమస్య పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయకుండా ఇలా చురుకుగా పనిచేసే కార్యకర్తలను సస్పెండ్ చేయటం దౌర్భాగ్యమన్నారు. శ్రీపాల్ రెడ్డి అవినీతి బాగోతాన్ని అన్ని ఆధారాలతో రాబోయే రోజుల్లో బయట పెడతామని ప్రకటించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులు పన్నినా కార్యకర్తల నుండి, ఉపాధ్యాయ సమాజం నుండి తనను వేరుచేయలేరని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో తనను సస్పెండ్ చేసారని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్టగా తీసుకున్న నరేందర్ రెడ్డి ఎన్నికల్లో వారికి వ్యతిరేకంగా శ్రీపాల్ రెడ్డి పనిచేసిన తీరుపై కమిటీ వేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అసలు అతను పి ఆర్ టి యు టి ఎస్ ఎం ఎల్ సి కాదని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజమౌళి, రామన్న, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, కుమార్ రఘుబాబు, సతీష్, అరుణ్ కుమార్, రవి, నాగరాజు, సంపత్, స్వామి, రాజిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నాప్ ఫోక్సో కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష

సుల్తానాబాద్,జూలై 01(జనంసాక్షి) : కిడ్నాప్ ఫోక్సో కేసులో నేరస్తుడు షేక్ అన్వర్ అలియాస్ కట్ట అన్వర్ అనే వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.వివరాలలోకి వెళ్తే సుల్తానాబాద్ మండలానికి చెందిన ఫిర్యాదురాలు కూతురు ఇంటర్ పూర్తి చేసి ఇస్త్రారాకుల కంపెనీలో పని చేసుకుంటూ ప్రతిరోజు ఇంటి నుండి ఇస్త్రారాకుల షాపుకు పని కోసం వెళ్లేటప్పుడు నిందితుడు షేక్ అన్వర్ పరిచయం కాగా,కొద్దిరోజుల తర్వాత నిన్ను ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటాను అని మాయ మాటలు చెప్పగా, ఫిర్యాదురాలు తన కూతురును మందలించగా,2018సంవత్సరంలో ఫిర్యాదురాలు కూలి పనికి వెళ్లగా, నిందితుడు షేక్ అన్వర్ ఫిర్యాదు రాలి ఇంటికి వచ్చి ఫిర్యాదు రాలి కూతురును ఆటోలో ఎక్కించుకొని పెద్ద పెల్లికి వెళ్లి అక్కడి నుంచి రాత్రి కాగజ్నగర్ కి ట్రైన్ లో తీసుకువెళ్లి అక్కడ తెలిసిన వాళ్ళ ఇంట్లో అమ్మాయిని నేను ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటాను అని చెప్పి రూమ్ కావాలని అడగగా వారు ఒక రూమ్ ఇవ్వగా, రాత్రి ముద్దాయి అన్వర్ అమ్మాయిని లొంగదీసుకుని మనం పెళ్లి చేసుకుందామని చెప్పి శారీరకంగా అనుభవించాడని, అలా వారం రోజులపాటు అన్వర్ అమ్మాయిని అనుభవించి, అన్వర్ ను పెళ్లి చేసుకోమని అడగగా దాటవేస్తూ కాలం గడిపినట్లు, అమ్మాయికి ఫోన్ ద్వారా తన తల్లికి చెప్పగా తల్లి కాగజ్నగర్ ఇంటికి వచ్చినదని ఫిర్యాదురాలు తన కూతురికి జరిగిన అన్యాయంపై నేరస్తుడు షేక్ అన్వర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై రాజేష్ కేసు నమోదు చేశారు. ఏసీబీ హబీబ్ ఖాన్ పరిశోధన ప్రారంభించి విచారణ చేసి నేరస్తుంది అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపారు. ఎసిపి వెంకట రమణారెడ్డి నేర పరిశోధన పూర్తిచేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి కోర్ట్ పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరిగింది. ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక జడ్జి ఇరువురి వాదనలు విని నేరస్తుడు షేక్ అన్వర్ నేరం చేసినట్లు రుజువు కావడంతో, అతనికి పది సంవత్సరాల కాలం కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రెండు వేల రూపాయల జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడటానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదాం రమేష్ పక్షులను ప్రవేశపెట్టి కీలక పాత్ర పోషించారని తెలిపారు.పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్,కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,కోటేశ్వరరావు లను కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అభినందించారు.



# ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) : ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో మంగళవారం మాదిగల చైతన్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యాన్ని రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె సదానందం, పల్లె విజయ్, పెర్క సంతోష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి


**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ప్రతి నెలా మంథని ఎం.సి.హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి**

**పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) :** ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని , మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు.ఆసుపత్రిలో మొత్తం 14 వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు అనే ఫిర్యాదులు వస్తున్నాయని,బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమేరాల ఏర్పాటు చేయాలని అన్నారు.మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖని కు రిఫర్ చేయాలని అన్నారు. మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు.సి.హెచ్.సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిషత్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు

జడ్పీ సీఈఓ కే.నరేందర్






**పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) :** జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఫేషియల్ రికగ్నైన్షన్ హాజరు (బయోమెట్రిక్ అటెండెన్స్) విధానం అమలు చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ కే. నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యో గుల సమయపాలన, విధుల్లో పారదర్శతకు ఫేసియల్ రికగ్మిషన్ హాజరు విధానాన్ని అమలు చేయాలని పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణ ఉపాధి కల్పన సంచాలకులు జి. సృజన జారీ చేసిన ఉత్తర్వు లు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన పరికరాలు కోనుగోలు చేసి ఆయా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాల యములకు పంపించామని అన్నారు.విధులకు హాజరు, ఇంటికి వెళ్ళే సమయాల్లో ఉద్యోగులు సిబ్బంది అంతా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని, దీంతో ఉద్యోగులు,సిబ్బంది కార్యాల యాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే అవకాశము ఉంటుందని ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాలేజీని ఇంటర్ విద్యాధికారి అకస్మిక తనిఖీ



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 1 (జనంసాక్షి) : వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి వై. శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన ప్రతి తరగతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లు ఇంకా పెంచాలన్నారు. నైపుణ్యమైన బోధనను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.శరత్ కుమార్,అధ్యాపకులు శేఖర్, జలపతి,మహేందర్,రవీందర్,జయభరత్‌రెడ్డి,గోపి,సంతోష్, నరసింహ మూర్తి,అంజయ్య,మహేందర్‌రెడ్డి,అశోక్, లత, మంగమ్మ, స్వప్న, జ్యోతి పాల్గొన్నారు.

### కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్ వారి

## ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్



కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 01 (జనంసాక్షి) : కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలలో రావు స్కూల్స్ విద్యార్థులు పాల్గొని అపోలో రీచ్ హాస్పిటల్స్ వైద్య బృందానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ వేడుకలలో రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ఆరోగ్యంపై తమ సందేహాలను డాక్టర్లచే నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ వేడుకలలో అపోలో రీచ్ హాస్పిటల్స్ పరిపాలన అధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్, వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, రావు స్కూల్ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో



నాగిరెడ్డిపేట్,జూలై 1 (జనంసాక్షి) : మండలంలోని బొల్లారం గ్రామంలో 13 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి వాటిని పరిశీలించి వారం రోజుల్లో బేస్ మెంట్ లెవెల్ నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. బొల్లారం గ్రామంలో 13 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించారని అందులో 10 బిస్మెట్ లెవెల్లో ఉన్నాయని తెలిపినారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎంపీడీవో వెంట గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ ఉన్నారు.

## పోస్టల్ డే సందర్భంగా పోస్టల్ ఉద్యోగులకు సన్మానం



రుద్రంగి జూలై 1 (జనంసాక్షి) : రుద్రంగి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రంగి వారి ఆధ్వర్యంలో పోస్టల్ డే సందర్భంగా పోస్టల్ సిబ్బంది ని సన్మానించడం జరిగింది.ఈ స మావేశంలో పోస్టల్ సిబ్బంది యొక్క సేవలను అందరూ కొని యాడడం జరిగింది. ఈ సమా వేశంలో క్లబ్ సెక్రటరీ లయన్ కోమిరే శంకర్, క్యాబినెట్ మెంబర్ లయన్ తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మంచే రమేష్, లయన్ మర్రిపల్లి అంతయ్య, లయన్ గుడికర్ హీరోజి, లయన్ దేవేందర్ రావు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 01 (జనంసాక్షి) : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ , మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరీంనగర్‌కి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని వారి అమూల్యమైన సలహాలను అందించారు. ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని కాపాడడమే డాక్టర్ల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డాII శ్రీలత చే విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి, నేత్ర పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు,సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వైద్యులను ప్రశంసించి, వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డాII ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ వైద్యుల సేవలను గుర్తెరిగిన పూర్వీకులు "వైద్యో నారాయణో హరి:" అన్నారని అనగా వైద్యులు దేవునితో సమానమని వారి సేవలు అనన్యమైనవని,రోగి లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి బాగు కొంకు నిరంతరం శ్రమించే వారు నిజంగా దైవ స్వరూపులని అన్నారు. పారమిత పాఠశాలల అధినేత డాII ఇనుగంటి ప్రసాదరావు వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, రమణ, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, సమన్వయ కర్తలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారు




- మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

రాయికల్ జూలై 1 (జనంసాక్షి): తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ సురేందర్,డాక్టర్ అనిల్,డాక్టర్ సృజన, డాక్టర్ ఉదయ్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ బెక్కం తిరుపతి,ఆర్.ఎం.పి మండలోజు శ్రీనివాస్ లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్లు నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే, చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను, చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల, మెమెంటోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి రెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి,మాజీ జడ్ పీటీసీ బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్, కాటిపెల్లి రామ్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్,కొమ్ముల ఆదిరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్,కటుకం కళ్యాణ్,నిమ్మల వెంకట్ రెడ్డి,కట్ల నర్సయ్య,కనపర్తి శ్రీనివాస్,జిల్లాల సూర్యం, మోర రామ్మూర్తి,బాలే నిఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంటరానితనాన్ని నిర్మూలిద్దాం



- తహసిల్దార్ కే సురేఖ

శంకరపట్నం జూలై 1 (జనంసాక్షి): కుల వివక్ష, అంటరానితనం, అస్పృశ్యతను నిర్మూలించాలని శంకరపట్నం మండల తహసీల్దార్ కే సురేఖ పేర్కొన్నారు. మండలంలోని కన్నాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న కుల రహిత సమాజాన్ని నిర్మించాలని, సమాజంలో ప్రజల మధ్య అంటరానితనం, అస్పృశ్యత లాంటి మానసిక రుగ్మతలను తొలగించాలని ఆమె పేర్కొన్నారు. ఈ దిశగా సమాజంలో ప్రతి ఒక్కరూ విజ్ఞానవంతులై సామాజికంగా కుల రహిత సమాజాన్ని ఏర్పరచాలని, ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అన్న భావనలను ప్రజల మనసుల్లోకి రాకుండా అందరూ సమానమేనన్న భావన కల్పించాలని పేర్కొన్నారు. ఈ దిశగా పురోగతి సాధించాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి చదివే ఆయుధం కావాలని చదువు ద్వారానే జ్ఞానవంతులై ఈ అసమానతలను రూపుమాపాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారి సమస్యలను అధికారులకు విన్నవించారు. వారి సమస్యలను పరిష్కారమయ్యేలా చూసుకుంటామని చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం అధికారులు ప్రజలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంపీఓ ప్రభాకర్, మండల పరిషత్ కార్యనిర్వాహణాధికారి రాఘవేందర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రత్యూష, మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఏఎస్ఐ సుధాకర్, గ్రామ ప్రత్యేక అధికారి మాధవరావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, మాజీ సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోతే ఎల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అదితం కుమారస్వామి, దళిత సంఘాల నాయకులు అంతడ్పుల సతీష్, దేవునూరికి కిష్టయ్య, ఆరేపల్లి ఓదేలు, బొజ్జ రవి, క్యాదాసి భాస్కర్ పాల్గొన్నారు.

## డాక్టర్ విజయకుమార్ సేవలు ఆదర్శనీయం



- లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి
- డైరెక్టర్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి

మంథని, (జనంసాక్షి) : డాక్టర్స్ డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ వైద్యులు, ఎంబిబిఎస్ డాక్టర్ విజయ్ కుమార్ విజయలక్ష్మి దంపతులను మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినారు. అంతకన్నా ముందు డాక్టర్స్ డే కేక్ ను విజయకుమార్ దంపతుల చేతుల మీదుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కట్ చేయించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, డైరెక్టర్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి మాట్లాడుతూ. హైదరాబాద్ లాంటి పట్టణాల్లో స్థిరపడే అవకాశం ఉన్న డాక్టర్ విజయ్ కుమార్ గత 45 సంవత్సరాలుగా కమాన్ పూర్ మండల కేంద్రంలో హాస్పిటల్‌ను నిర్వహిస్తూ కమాన్ పూర్ ఉమ్మడి మండల ప్రజలకు సేవలందిస్తూ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. వారు ఆయురారోగ్యాలతో ఉండి మరో పాతిక సంవత్సరాలు ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్స్ క్లబ్ మెంబర్స్ మచ్చగిరి రాము, బొజ్జ రాజసాగర్, జబ్బర్ ఖాన్, సాయి శంకర్, గాదె బాలు పాటు హాస్పటల్ సిబ్బంది రాజేందర్, కళ్యాణి, జ్యోతి, అలేఖ్య మాటేటి హరీష్ సిద్ధార్థ పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణ చిరు వ్యాపారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు

## ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్




పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) : మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్ట్రీట్ వెండర్స్ (చిరువ్యాపారులు) మెప్మా ఆర్పీలతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో మరియు పెద్దపల్లి పట్టణ ప్రజల సహకారంతో అన్ని వార్డులో మరియు మెయిన్ చౌరస్తాలో రోడ్లు ,మురికాలువలతో అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది అని చిరువ్యాపారులు రోడ్లపై తోపుడు బండ్లు,ఇతరత్రా వ్యాపారం చేస్తూ రాకపోకలకు ఇబ్బంది జరుగుతుంది అని అన్నారు. దయచేసి మీకు కేటాయించిన స్థలంలో వ్యాపారం చేసుకోవాలని కోరారు అలాగే పెద్దపల్లి పట్టణంలో వ్యాపారం రద్దీగా ఉన్న పరిసరాలను రెడ్,బ్లూ,గ్రీన్ జోన్స్ గా విభజించడం జరుగుతుంది అని అన్నారు. చిరువ్యాపారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి 50,000 తీసుకున్న రుణాలను చెల్లించి తిరిగి 1 లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు పొందవచ్చని అన్నారు. ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో పెరుగుతున్న జనాభా అనుకూలంగా ట్రాఫిక్ సమస్య చాల ఏర్పడుతుందని ట్రాఫిక్ సమస్యకు పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వ్యాపారి చిరు వ్యాపారులు ట్రాఫిక్ పోలీసు వారికి సహకరించాలని అన్నారు. చిరు వ్యాపారులు రోడ్లపై బండ్లు ఇతరత్రా సామాన్లు పెట్టి విక్రయించడం వల్ల కొనుగోలుదారులు వారి వాహనాలను రోడ్లపై నిలపడం జరుగుతుందని ప్రతి ఒక్క వ్యాపారి మున్సిపల్ వారు సూచించిన మేరకు రోడ్డుకు లోపల వ్యాపారం సాగించాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసు వారు నిర్దేశించిన ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేయాలని ఇష్టానుసారంగా రోడ్లపై పార్కింగ్ చేసినచో జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టి పి బి ఓ కిరణ్,మెప్మా టిఎంసి స్వప్న ,మెప్మా ఆర్పీలు,ఓబీలు పాల్గొన్నారు.

# ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు

పెద్దపల్లి,జూలై 01(జనంసాక్షి) : ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఆపై చదివి అర్ధాంతరంగా చదువు మానేసిన నిరుద్యోగ యువతుల కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ నిర్వహిస్తున్నామని, ఎన్టిపిసి జ్యోతి నగర్ లోని విక్టరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ నందు ఆరు నెలల పాటు కోర్సు ఉంటుందని, దీనికి శిక్షణ ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణార్థులు తప్పకుండా ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నందు అడ్మిషన్ పొందాలని, అడ్మిషన్ పరీక్ష ఫీజు అభ్యర్థుల స్వయంగా చెల్లించాలని, ఆసక్తిగల అభ్యర్థులు జూలై 8లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు దరఖాస్తు సమర్పించాలని,జిల్లా వెబ్ సైట్ పెద్దపల్లి తెలంగాణ.గౌ.ఇన్ నందు దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంటుందని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎల్లమ్మ గుడికి మైక్ సేట్ వితరణ



సుల్తానాబాద్,జూలై 01(జనంసాక్షి) : మండలంలోని,ఐతరాజ్ పల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడికి బిజెపి నాయకులు ఏగొలపు సదయ్య గౌడ్ మైక్ సెట్ అందజేశారు. అనంతరం సదయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటి వరకు114 మైక్ సెట్స్ ఇచ్చామన్నారు. గుడికి మైక్ సెట్ అడగగానే వెంటనే స్పందించి మైక్ సెట్ ఇచ్చినందుకు ఎల్లమ్మ గుడి కమిటీ సభ్యులు ఏగొలపు సదయ్య గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మొలుగురి మల్లయ్య గౌడ్,మడ్డి శ్రీనివాస్ గౌడ్, గుడాల మారుతి గౌడ్,మడ్డి రాయమల్లు గౌడ్,రాజేశం గౌడ్,గుడాల ప్రసాద్ గౌడ్,మడ్డి సంపత్ గౌడ్,తాళ్ళపెల్లి సంపత్ గౌడ్, గుడాల నారాయణ గౌడ్. బీజేపీ నాయకులు ఎర్రం సంతోష్ రెడ్డి,రమణారెడ్డి,జెట్టి శ్రీనివాస్,జాతరగొండ సంపత్,దొంతగాని కిరణ్ గౌడ్,ఎర్రం వేణుగోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

✧ 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది

✧ 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్,జూలై 01(జనంసాక్షి) : మండలం లోని నరసయ్య పల్లి గ్రామంలోని, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు. 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్యపల్లి,గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ,రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ.500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బషీరొద్దీన్,ఎంపీడీఓ దివ్య దర్శన్రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ,దన్నాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,కల్లేపల్లి జానీ, జూపెల్లి తిరుమల్ రావు,పన్నాల రాములు,వేగోళం అబ్బయ్య గౌడ్,సందీప్ రావు, బల్మూరి వెంకటరమణ రావు, బుచ్చి రెడ్డి, కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారిచే పాఠ్య పుస్తకాలూ యునిఫార్మ్ పంపిణి



సుల్తానాబాద్,జూలై 01 (జనంసాక్షి) : మండలంలోని మంచిరామిలో గత 14 సంవత్సరాల క్రితం మూతపడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గత నెల 24 వ తేదిన ప్రారంభించడంతో, విద్యార్థులు సైతం పెద్ద సంఖ్యలో పాఠశాలకు హాజరు సంఖ్య పెరిగిందని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు. మూత పడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన అనంతరం జిల్లా విద్యాధికారి మాధవి,రెండవ సారి మంచిరామి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్ ఉచిత యునిఫార్మ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాధవి గ్రామస్తులు,విద్యార్థుల తల్లి, తండ్రులతో మాట్లాడుతూ బడి ఈడు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, విద్యా ప్రమాణాలు పెంచాలని, ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించాలని, మధ్యాహ్న భోజనం ను విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని కోరినారు. మంచిరామి గ్రామానికి చెందిన విద్యార్థి బుక్ స్టాల్ యజమాని వీర శ్రీనివాస్ విద్యార్థులందరికీ సరిపోయే సుమారు 5000 వేల,విలువ గల నోట్ బుక్స్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమములో సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య,పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్ కుమార్, శిరీష, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ బ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం

సుల్తానాబాద్,జూలై 01(జనంసాక్షి) : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు క్లబ్ ప్రతినిధులు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, భారతరత్న, ప్రఖ్యాత డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించు కొని దేశవ్యాప్తంగా జూలై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు వైద్యులు చికిత్స చేసి పునర్జన్మని ఇస్తారని, రోగాలను నియంత్రించడమే కాకుండా సకాలంలో వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స చేస్తారని, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించి, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పిస్తారని, రోగులకు శారీరకంగా, మానసికంగా స్వాంతన కలిగించి చక్కని ఆరోగ్యకరమైన సమాజాన్ని దేశానికి అందించడంలో వైద్యుల అసమాన, అద్వితీయమైన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ,మా సేవల్ని గుర్తించి సన్మానించినందుకు లయన్స్ క్లబ్బును అభినందిస్తూ,కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో "జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ డే" ను పురస్కరించుకొని ఇద్దరు చార్టెడ్ అకౌంటెంట్లు కోమకుల ఆదిత్య,కొక్కుల శ్రీనివాస్ లను, "జాతీయ తపాలా కార్మికుల దినోత్సవం" సందర్భంగా తపాలా కార్మికుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం లయన్స్ 320జి జిల్లా దశాబ్ది ఉత్సవ వేడుకలను కేకు కట్ చేసి క్లబ్ సభ్యులందరూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు గజభీంకర్ జగన్, దీకొండ భూమేష్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, రాయల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ యూనియన్ మండలఅధ్యక్షునిగా

# చందా భాస్కర్ ఏకగ్రీవ ఎన్నిక



**తంగళ్ళపల్లి జూలై 01(జనంసాక్షి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షునిగా చందా భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ట్రాక్టర్ అసోసియేషన్ నూతన పాలకవర్గం కోసం ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా గౌరవ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం మండల ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు కులంకుశంగా చర్చించి అధ్యక్షునిగా చందా భాస్కర్, ఉపాధ్యక్షుడిగా బండి మల్లేశం, చింతలపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా భేంద్రం పవన్ రెడ్డి, కోశాధికారిగా అలువల పూర్ణచందర్, సహాయ కార్యదర్శులుగా లేగల యాదగిరి, ప్రభుదాస్, ఆనంద్, మహేష్, గంగారెడ్డి, గౌరవ సలహాదారులుగా ఆసాని శ్రీకాంత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రాక్టర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ తెలిపారు. వీరందరూ యూనియన్ అభివృద్ధికి సభ్యుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## భాజపా అధ్యక్షున్ని కలిసిన వేములవాడ నాయకులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 1 (జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావును మంగళవారం భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆయనను శాలువాతో సన్మానించి రాజన్న ఆలయ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణం పోసి చిరునవ్వుతో ధైర్యం నింపే శంకర్



**ముస్తాబాద్ జులై 01( జనంసాక్షి):** ఆపద సమయంలో కూడా నిస్వార్థంగా సేవలు అందిస్తూ తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి మరో బాధ్యతను నిర్వహిస్తున్న డాక్టర్ చింతోజీ శంకర్. ఆగిపోయే ఊపిరిని నిలిపే దైవం శంకర్ డాక్టర్ డాక్టర్సడే సందర్భంగా రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు డాక్టర్ శంకర్‌ను సన్మానించి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వెబ్ సైట్‌లో వన మహోత్సవంపై

## వచ్చిన మార్పులపై సమీక్ష సమావేశం



**జమ్మికుంట, జూలై 1 (జనంసాక్షి):** జమ్మికుంట మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో కరీంనగర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలాలకు సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే వన మహోత్సవం పై వెబ్ సైట్‌లో వచ్చిన మార్పుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ .పి. డి కృష్ణ, మూడు మండలాలకు సంబంధించిన ఎంపిడిఓలు భీమేష్, శ్రీధర్, పుల్లయ్య, మూడు మండలాలకు సంబంధించిన ఎంపీఓలు, ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## బాలుర గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా మలేరియా అధికారి డిప్యూటీ డీఎంహెచ్ఓ





**జమ్మికుంట, జూలై 1 (జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి, డిప్యూటీ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వసతి గృహంలోని వాటర్ ప్లాంట్‌ను, వంటగదిని పరిశీలించి వాటర్ ప్లాంట్‌లో వాటర్ లీకేజీ కాకుండా చూసుకోవాలని వంటగది లోకి ఈగలు దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ కు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతులను శుభ్రపరచుకునే విధానం,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,కాలానుగుణంగా వర్షాకాలంలో సంభవించే వ్యాధుల మీద దోమల ద్వారా సంభవించే వ్యాధులు డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా,మెదడువాపు, నీటి ద్వారా సంభవించే అతిసారం,టైఫాయిడ్,జాండీస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలను,డ్రై డే మీద అవగాహన కల్పించారు. బయటి తినుబండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న సమస్యలతో బాధపడుతున్న 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో జ్వరంతో బాధపడుతున్న నలుగురికి రక్త పూతలు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి మేడం,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు,డాక్టర్ రాజేష్,డాక్టర్ మహోన్నత పటేల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డి పి హెచ్ ఎన్ విమల,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రామ్ సింగ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీధరచారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల,రజిత ఆశా కార్యకర్త రహీమున్నీసా పాల్గొన్నారు.

# డిఎం సాబ్ జర మా బడికి బస్సు వేయండి





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 1 (జనంసాక్షి) :** మా స్కూలుకు బస్సు వెయ్యండి అంటూ కేంద్రీయ విద్యాలయ సిరిసిల్ల పాఠశాల విద్యార్థులు మంగళవారం వేములవాడ ఆర్టీసీ డిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామపంచాయతీ పరిధిలో కేంద్రీయ విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో కేంద్రీయ విద్యాలయ పాఠశాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. అత్యున్నత ప్రమాణాలతో ఈ విద్యాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది సెంట్రల్ సిలబస్ ( సీబీఎస్సీ) బోధనతో విద్యార్థులను ఎంతో ఉత్తమ పౌరులుగా ఈ పాఠశాల తీర్చిదిద్దుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ఈ పాఠశాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పిల్లలతో పాటు స్థానికంగా ఉండే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా విద్యను అభ్యసిస్తున్నారన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు ఈ పాఠశాల ఎంతో నాణ్యమైన విద్యను పొందుతున్నారన్నారు. వేములవాడ నుండి ఈ పాఠశాలకు ప్రతిరోజు సుమారుగా 120 మందికి పైగా పాఠశాలకు వెళ్లుతునమన్నారు. కొంతమంది పిల్లలు ఆటోలో వెళుతుండగా,ఆటో పెట్టుకొని తల్లిదండ్రులు ఆర్టీసీ బస్సులు ఆశ్రయిస్తున్నారన్నారు. ఇలా రోజు రెగ్యులర్గా ఆర్టీసీ బస్సులో వెళ్లేవారు సుమారుగా 60 మందిమి ఉన్నారన్నారు. ఉదయం 7 వరకు వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రయాణం చేసి స్కూల్‌కి వెళ్లడం అక్కడ రోడ్డును క్రాస్ చేయడం చాలా ఇబ్బందిగా తయారైందన్నారు. హైదరాబాద్ ,సిద్దిపేట రహదారి కావడం చేత రోడ్డు ఎప్పుడు కూడా రద్దీగా ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు చాలా స్పీడ్ గా వస్తున్నాయని రోడ్డు దాటడం చాలా కష్టతరంగా మారుతుందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేకించి వేములవాడ నుండి మా పాఠశాలకు బస్సును ఏర్పాటు చేయాలని, కేంద్రీయ పాఠశాల విద్యార్థులు స్వయంగా వేములవాడ డిఎం ను కలిసి డిఎం సార్ ప్లీజ్ మా పాఠశాలకు బస్సు ఏర్పాటు చేయండి అంటూ విజ్ఞప్తి చేశమన్నారు. ఇప్పటికే పలుమార్లు మా తల్లిదండ్రులు డిఎంను 15 రోజుల నుండి నాలుగు సార్లు కలిశారన్నారు. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను రెండుసార్లు కలిసి విజ్ఞప్తి చేశారన్నారు. ప్రభుత్వ విప్ కరీంనగర్ రీజినల్ మేనేజర్ తో ఇప్పటికే మాట్లాడారన్నారు. అయినా ఆర్టీసీ అధికారులు జాప్యం చేస్తున్నారని వారు వాపోయారు. బస్సు ఏర్పాటు కాకపోవడం మూలంగా రోజు మాకు వచ్చేటప్పుడు, పోయేటప్పుడు సిద్దిపేట హైదరాబాదు రహదారిని దాటడం చాలా ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున,మా పాఠశాల వరకు బస్సును ఏర్పాటు చేసి మా చదువుకు సహకరించండనీ విజ్ఞప్తి చేశామన్నారు. ఇప్పటికైనా వేములవాడ డిఎం ,కరీంనగర్ ఆర్ఎం స్పందించి వేములవాడ నుంచి సిరిసిల్ల కేంద్రీయ విద్యాలయ పాఠశాలకు బస్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. డిఏంను కలిసిన విద్యార్థులు అఖిలేశ్వర్, అస్మిక, సుదీష్, భవజ్ఞ, భవిత, సిద్ధార్థ, విగ్నేష్, మన్విత, శ్రీహాన్,సాయిల్ సాన్విత్ తోపాటు 50 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్

- ఐఎంఏ సిరిసిల్ల, ఎఫ్ఓజిఎస్ఐ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని



**బోయిన్ పల్లి జులై 01 (జనంసాక్షి) :** డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం రోజున బోయినపల్లి మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్‌లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించరు. దాదాపు 500 మంది వరకు రోగులు పరీక్షలు నిర్వహించుకోగా రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ ఆరోగ్య సంబంధించిన వైద్యులను సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ ఎం శ్రీనివాస్ ,ఎఫ్ ఓ జిఎస్ఐ అధ్యక్షులు డాక్టర్ ఎన్ పద్మలత ,ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ అభినయ్, ఎఫ్ఓజిఎస్ఐ సెక్రెటరీ డాక్టర్ స్రవంతి,వైద్యులు స్వప్న ,సంతోష్ రమణారావు ,నల్ల మధు తిరుపతి రజని గోపీనాథ్ ,సతీష్ ,రాజేందర్ ,అజిత్ కుమార్, నాగార్జున, శశిధర్ బోయినపల్లి ఆర్ఎంపీడాక్టర్ రమేష్, పాల్గొన్నారు.



## డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానం

**వేములవాడ, జులై 1 (జనంసాక్షి)**
జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా గ్రామంలోని డాక్టర్ల ను ఘనంగా సన్మానించారు.వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు అయ్యో ర్ పల్లి గ్రామంలో మంగళవారం రోజు జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా గవర్నమెంట్ డాక్టర్ విశ్వేశ్వర్, గ్రామ ఆర్ఎంపీ డాక్టర్ ఇల్లందుల వెంకటేశం ను గ్రామ మాజీ సర్పంచ్ వడిజే మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మంచి సేవలు అందించాలని, అలాగే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యు బి ఐ ఖాతాదారులకు ఇన్సూరెన్స్ పై అవగాహన



**వేములవాడ,జులై 1 (జనంసాక్షి)**
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఖాతాదారులకు ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించారు. వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం యు బి ఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జగన్నాథ్ అయ్యోరిపల్లి గ్రామంలో ఇన్సూరెన్స్,వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు, బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్క ఖాతాదారుడు ప్రమాద బీమా (పి ఎం జె జె బి వై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం,( పి ఎం ఎస్ బి వై) ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ప్రమాదాలు జరిగినప్పటికీ ఇన్సూరెన్స్ అనేది ఉంటే మీరు మీ కుటుంబాన్ని రక్షించిన వారు అవుతారని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యోరుపల్లి మాజీ సర్పంచులు వడిజే మల్లయ్య, ఉల్లెందుల అంజయ్య, గ్రామ రైతులు హనుమయ్య,రాజు, తిరుపతి, లింగయ్య, మోహన్, శంకరయ్య, శేఖర్, మొండయ్య, నాగరాజు, రాజు, శంకరయ్య, రాములు, మల్లేశం, శివ, జలపతి, తిరుపతి, దేవయ్య, మల్లయ్య, బ్యాంకు సిబ్బంది హరీష్, సుస్మిత తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థులకు షూస్ పంపిణీ

**పెద్దపల్లి,జులై 01(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 2వార్డులో గల ఇండియన్ మిషనరీ పాఠశాలలో పేద విద్యార్థులకు శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా షూస్ పంపిణీ చేసారు. పాఠశాల యాజమాన్యం సొసైటీ చైర్మన్, డైరెక్టర్ కమల కు కృతజ్ఞలు తెలియజేశారు. ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కమల,తాడూరి శ్రీమన్నారాయణ, షేర్ హోల్డర్ శ్రీధర్, బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి, లక్ష్మీనారాయణ, సరిత, కనక లక్ష్మి, జి.సరిత, స్వప్న, స్రవంతి, హారతి, లక్ష్మి, కళ్యాణి, రాణి, హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముళ్ళ పొదలతో నిండికపోతున్న సింగసముద్రం పెద్ద కాలువ కట్ట దారి..

✧ముందు చూడకుంటే అంతే సంగతులు ✧పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు





**గంభీరావుపేట జులై 1( జనం సాక్షి):**
గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగసముద్రం పెద్ద కాలువ కట్ట పక్కన ఉన్నటువంటి దారి ముండ్ల పొదలతో నిండుక పోవడంతో, దారి కనబడక రైతులు ఇబ్బంది, పడుతున్నారు, ఈ కాలువ దాదాపు 5 నుండి 8 కిలోమీటర్లు పొడవుతో దారి ఉన్నది, రైతులు నిత్యం నడుస్తూ ఉంటారు, పొలాలకు వెళ్లాలంటే ట్రాక్టర్, మరియు బైకులు, పై వెళ్లాలంటే ముళ్లపొదలతో దారి పూర్తిగా ముందుకు కనబడకుండా, నిండుక పోవడంతో అదుపుతప్పితే అంతే సంగతులులికాలువలో పడడంలి జరుగుతుందని, లేకపోతే లిప్రాణాలు పోవడంలి జరుగుతుందని స్థానిక రైతులు చెబుతున్నారు, అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు, ఈ దారి వెంబటి దాదాపు 1500 ఎకరాలకు పంట పొలాలకు రైతులు నిత్యం వెళుతూ ఉంటారు, పొలాల దగ్గరికి, వెళ్లి కరెంటు పెట్టుకోవడానికి వెళ్లాలంటే భయపడుతున్నారు, పాడి పశువులు దగ్గరకు వెళ్లాలంటే ఇబ్బంది కరంగా మారింది అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ముండ్ల పొదలు తొలగించి, దారి పొడవునా మొరము పోయించాలని రైతులు కోరుతున్నారు.

**ముళ్ళ పొదలు తొలగించి మొరం పోయించాలి.**
**రైతు బోయన్నగరి రామచంద్రం.**

### లయన్స్ డిస్ట్రిక్ట్ 320జి దశాబ్ది వారోత్సవాల సందర్భంగా

## 12 సేవా కార్యక్రమాలు నిర్వహించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్



**పెద్దపల్లి,జులై 01(జనంసాక్షి) :**
నూతన లయనిస్టిక్ డే సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 12 సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బోడకుంట రాంకిషన్ తెలిపారు. 320 జి జిల్లా ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. చందపల్లి గ్రామంలో మొదటి డయబెటిక్ టెస్టింగ్ క్యాంపు నిర్వహించి 69 మందికి షుగర్ టెస్ట్ లు నిర్వహించడం జరిగింది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా మొదటి రోజు 150 మందికి నిత్యఅల్పాహార టిఫిన్ వితరణ చేయడం జరిగింది.నూతన లయనిస్టిక్ ఇయర్ ప్రారంభం సందర్భంగా లయన్స్ భవన్ అప్పన్నపేట లో లయన్స్ జెండాఎగుర వేయటం జరిగింది. పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా పెద్దపల్లి హెడ్ పోస్ట్ ఆఫీస్ లో 5 మంది పోస్ట్ మేన్స్ కి సన్మానం చేయడం జరిగింది. డాక్టర్స్ డే సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో డాక్టర్లు రోగులకు మంచి వైద్యాన్ని ఇస్తూ అర్థో సర్జరీలు, మహిళలకు కడుపులో సర్జరీలు, 2డి ఎకో, స్కాన్ అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తు ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి గ విదులు నిర్వహిస్తున్న ప్రభుత్వ డాక్టర్లకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డి ఎం హెచ్ ఓ అన్న ప్రసన్న కుమారి,ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ శ్రీదర్ పాల్గొని పెద్దపల్లి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బోడకుంట రాంకిషన్, సెక్రటరీ లయన్ మీసాల సత్య నారాయణ, ట్రెజరర్ లయన్ మహేందర్ రావు, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, (డి ఎం హెచ్ ఓ) అన్న ప్రసన్న కుమారి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.శ్రీధర్, మూలసాల హెడ్ మాస్టర్ఎస్ ఎ జావిద్, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి పాస్ట్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్,సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్,లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు, లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ ఆరెపల్లి కుమారస్వామి,లయన్ పంపాటి శ్రీకాంత్, లయన్ జక్కుల సాయిలు,లయన్ జంగ మహేందర్ రెడ్డి, లయన్ దుబాసి కుమార్, లయన్ విజిత్ సింహ రావు,లయన్ తమ్మిశెట్టి మహేష్, వైద హరిప్రసాద్,లయన్ ఉద్దండ నవీన్ కుమార్,లయన్ కావేటి సాయి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవు

**- ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి - ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్**



**పెద్దపల్లి,జులై 01(జనంసాక్షి) :**
నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో పెద్దపల్లి సీఐ అనిల్ కుమార్ తో కలిసి రోడ్లపై వాహనాలు నిలపొద్దని వాహనదారులకు సూచించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్లపై వాహనాలు నిలపొద్దని, చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించొద్దని కోరారు. అలాగే పండ్లు, వస్త్ర, చిరు వ్యాపారాలు రోడ్డుపై వరకు రావడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని,ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే జరిమానాల (ఫైన్)తో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతినిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. తనిఖీల్లో పట్టుబడిన వారికి జరిమానాలతో పాటు జైలుశిక్ష పడుతుందన్నారు. రాజీవ్ రహదారిపై వాహనాలు నిలిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

### ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్

# అధ్యక్షులుగా రమణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జులై 1, (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం టియు డబ్ల్యూజె ఐజేయు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మెట్ పల్లి టీయూడ బ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల లో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా లోక రమణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా నేమూరి ఏసురత్నం, కోశాధికారిగా పసునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుగా కల్లెడ వినోద్, సాల్వాల ప్రవీణ్, శ్రీపాద లింబాద్రి, గుమ్మడి లక్ష్మీ నర్సయ్య గౌడ్ తదితరులున్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం



**ముత్తారం జులై 01(జనంసాక్షి) :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)ద్వారా ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీక రణ ప్రారంభమైనట్లు ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇరుగురాళ్ల ఓదేలు మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. అగస్టు 12 వ వరకు చివరి ఉందని ఆతరువాత సెప్టెంబర్ నెలలో అపరాధ రుసుం చెల్లించి అడ్మీషన్ పొందవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 9866267927కు సంప్రదించాలని సూచించారు.అడ్మీషన్ పొందాలనుకునే వారు ఏ తరగత అయిన ఒరిజినల్ టిసీ,పుట్టిన తేది పత్రాలు రెండు జిరాక్స్ జతలతో పాటు కులధృవీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్,రెండు ఫోటోలు తీసుకుని అడవి శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అడ్మీషన్ పొందాలని కోరారు.ఓపెన్ ఇంటర్‌లో చేరే వారు ఎస్ఎస్సీ మెమో,కుల ధృవీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్‌ల తోపాటు రెండు ఫోటోలు ఇవ్వాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని,జూలై01 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన బండి శరణ్య కి 1.10 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శరణ్య నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1.10 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు గురువారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

### గ్రామీణ వైద్యులను సన్మానించిన

# తెలుగు వెలుగు సమాఖ్య



**ఎడపల్లి, జూలై 1 ( జనంసాక్షి ) :** డాక్టర్స్ డే సందర్భంను పురస్కరించుకొని మంగళవారం తెలుగు వెలుగు సమాఖ్య జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, చందన రావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను సన్మానించుకోవడం అభినందనీయమని వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు.రిగినది. ఈ మేరకు గ్రామీణ వైద్యులు అయిన ఎడపల్లి మండల మాజీ ఎంపీపీ రాచర్ల భాస్కర్ రాజు, భోజన్న, లింగం, సత్యపాల్, శ్రీనాథ్‌లను సన్మానించారు.

# నారాయణ విద్యా సంస్థపై అధికారులు చర్యలు తీసుకోవాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 1 (జనంసాక్షి) : కామారెడ్డి కేంద్రంలో నారాయణ విద్యాసంస్థను తొలగించాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గంట పాటు నారాయణ విద్య సంస్థ ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. నారాయణ విద్యా సంస్థ గతంలో వాణి విద్యాలయం ఉన్నటువంటి విద్యాసంస్థ నారాయణ విద్యాసంస్థకు ఎలాంటి అనుమతులు లేకుండా గత సంవత్సరం నుండి ఫిబ్రవరి నుండి ప్రచారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు అనుమతిలేదని పేపరుకు తెలియజేసిన నారాయణ విద్యాసంస్థ వారు ఇష్టా రాజ్యాంగ ఎలాంటి సౌకర్యం లేని ఆట స్థలము మరియు తల్లిదండ్రులకు వెళ్లడానికి దారి లేనటువంటి ఇరుకైన రోడ్డు ముందు బాగాన హైవే రోడ్డు స్టేషన్ ఉండగా విద్యాశాఖ అధికారులు ఎలా అనుమతించారని వారన్నారు. నారాయణ విద్యాసంస్థలు లక్షలాది రూపాయలు మధ్యతరగతి ప్రజల నుండి పుస్తకాల నుండి నోట్ బుక్స్ నుండి ఫీజులు యూనిఫామ్ పెన్సిల్ లబ్బర్స్ లాంటివి కూడా వారే స్టేషనరీ పేరుతో దూర ప్రాంతాల విద్యార్థులకు అమ్ముతున్నటువంటి పరిస్థితి కనబడుతుందిని కార్పొరేట్ విద్యా సంస్థలు నారాయణ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని నారాయణ యజమాన్యాలపైన చర్యలు తీసుకోవాలని అలాగే ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను కళాశాలలు బలోపేతం చేస్తున్నామని చెప్తూ ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులు ఇవ్వడం సరైంది కాదని వారు ఇస్తారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నారు. ఇప్పటికైనా విద్య చట్ట ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యకు చట్టాన్ని జీవో నెంబర్‌ను ఒకటి విద్యాసంస్థల్లో అమలు చేయాలని నారాయణ విద్యా సంస్థలు ఎలాంటి ఫీజు బోర్డు లేకుండా ఫీజుల పట్టిక ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఎలాంటి ఫీజు పట్టిక లేకుండా వసూలు చేస్తున్నారని విద్యను వ్యాపారంగా చూస్తున్నారని కామారెడ్డి జిల్లా రైతులు బీడీ కార్మికులు మధ్యతరగతి నిరుపేద జిల్లా అని వారి తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్ష రూపాయలు దోపిడీ చేస్తున్న నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి స్థానిక డీఈఓ స్థానిక ఎంఈఓ బాధ్యత వయల్సిందిగా ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి స్టేషన్ రోడ్డు ఉన్నందున పిల్లలకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఉన్నందున వారిపై చర్య తీసుకోవాలని తెలియజేశారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని విద్యను వ్యాపారంగా కాకుండా విద్య పేదలకు ఉన్నత వర్గానికి మధ్యతరగతి వారికి అందే విధంగా చూడాలని ఏఐఎస్ఎఫ్ గా తెలియజేస్తా ఉన్నాం లేకుంటే నారాయణ విద్యాసంస్థ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి యజమాన్యం బాధ్యత వహించాలని వారన్నారు. ఈ భారీ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా నాయకులు ఎల్ సంపత్ కుమార్, పి జస్వంత్, సనత్ రాజు, ప్రవీణ్, నరేష్, నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలి

- **రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు**



**మల్లాపూర్ జూలై01(జనంసాక్షి) :** రాజ్యాంగ పరిరక్షణ ప్రతి భారతీయ పౌరుడి కర్తవ్యం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జై బా పు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ ముత్యంపేట గ్రామాల్లో ఈరోజు నిర్వహించిన ర్యాలీ నుద్దేశించి ప్రసంగిస్తూ దేశ పౌరులందరికీ సమాన హక్కులు అవకాశాలు బాధ్యతలు కల్పించిందే భారత రాజ్యాంగం అని దేశ స్వాతంత్రానంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటైన రాజ్యాంగ రచన కమిటీ ఎన్నో పరిశోధనలు ఇతర దేశాల రాజ్యాంగాలను పరిశీలించిన అనంతరం మన దేశానికిసు పరిపాలన అందిచలని భారత రాజ్యాంగాన్ని తయారు చేసిందని మన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా ఉందని అన్నారు కానీ నేడు బిజెపి ప్రభుత్వ పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మహాత్మా గాంధీ పేరు వినిపించకుండా ఉండాలని రాజ్యాంగాన్ని మార్చాలని మళ్లీ దేశంలో చతుర్ వర్ణ వ్యవస్థను తీసుకువచ్చి మనువాదాన్ని బలవంతంగా దేశ పౌరులపై రుద్దాలనే ఉద్దేశంతోటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టిందని అన్నారు ఈ దేశంలో నివసిస్తున్న ప్రతి పౌరుడు నేడు భారత రాజ్యాంగాన్ని బిజెపి నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనికోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజలందరూ ఏకతాటిపై వచ్చి రాజ్యాంగ పరిరక్షణకోసం నడుము బిగించాల్సిన అవసరం ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలనువరుస క్రమంలో నెరవేర్చుకుంటూ వస్తుందని ప్రజలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాల్సిందిగా ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ర్యాలీ ప్రారంభానికి ముందు గ్రామాల్లోని మహాత్మా గాంధీ అంబేద్కర్ చాకలి ఐలమ్మ మహాత్మా జ్యోతిరావు పూలే తదితర మహామహుల విగ్రహాలు చిత్రపటాలకు పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్ మహేష్ మాజీ సర్పంచులు కడకుంట్ల సాయి తక్కల నరేష్ రెడ్డి మాజీ సిడిసి చైర్మన్ కంది బుచ్చిరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానంద చారి కొత్తపెల్లి రాజారెడ్డి కొత్తపెల్లి రాజేందర్ బాలసని లక్ష్మీనారాయణ ప్రణయ్ చింతామణి అల్లూరి శ్రీనివాసరెడ్డి బొల్లం ప్రకాష్ తెడ్డు సురక్ష దాసరి రాజేశం దుర్ శెట్టి మహేందర్ ఉప్పులూటి నాగభూషణం దూరిశెట్టి కృష్ణయ్యబొల్లపెల్లి శ్రీనివాస్ ముద్దం రాజేందర్ రెడ్డి నల్ల బాబురెడ్డి మామిడి లక్ష్మారెడ్డి తిరుపతి నూతపల్లి రాజమ్ సిరిపురం రవీందర్ పాల్గొన్నారు.

# సింగరేణి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

- **మన హక్కులకోసం మనమే పోరాడాలి**
- **సింగరేణి యూనియన్స్ జేఏసీ కన్వీనర్ కోట రవీందర్ రెడ్డి**



**మంథని, (జనంసాక్షి) :** ఆర్జీ త్రి ఏరియా లోనీ ఓసిపి టు సింగరేణి యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జులై 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయుటలో భాగంగా గేట్ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేఏసీ కన్వీనర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎర్మిస్ రెడ్డి, సీఐటియు బ్రాంచ్ సెక్రెటరీ కొమురయ్య, టిబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్యలు హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు మరియు నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు చేయాడమే ప్రధాన డిమాండ్ అని తెలిపారు అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము కనీస వేతనం 26000 ఉంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.బొగ్గు తీసే పనుల్లో పర్మనెంట్ కార్మికులనే నియమించాలి.నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలి.కొంత బొగ్గుగనుల వేలం పాట కాకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలి. కార్మికులందరికీ నెలకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలి, పాత పెన్షన్‌ని పునరుద్ధరించాల సింగరేణి కార్మిక యూనియన్ జేఏసీ తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# అయ్యప్పా.. ఇదేం సేవా..

## ఎప్పుడో జరిగిన కార్యక్రమానికి నేడు చేసినట్లు ప్రచారం

## సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వైనం

## దెబ్బతింటున్న లయన్స్ ప్రతిష్ట



**బోధన్, జూలై 1 ( జనంసాక్షి ) :** సేవలకు అంతర్జాతీయ స్థాయిలోనే పేరుగాంచిన లయన్స్ క్లబ్ కొంతమంది అతి ఉత్సాహం, క్రమశిక్షణ రాహిత్యంతో అభాసుపాలు అవుతుంది. ఇందుకు ఉదాహరణ మంగళవారం జరిగిన సంఘటనగా చెప్పుకోవచ్చు. ఇక వివరాల్లోకి వెళితే బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ ప్రతినిధి ఆధ్వర్యంలో గత నెల 9వ తేదీన గ్రామంలో ఉచిత టీబీ, క్యాన్సర్, షుగర్ క్యాంపును నిర్వహించడం జరిగింది. అయితే అదే ఫోటోను నేడు లయన్స్ గవర్నర్ పిలుపు మేరకు శుభారంభ్ లో నేడు సైతం ఉచిత టీబీ, క్యాన్సర్, షుగర్ క్యాంపును నిర్వహించినట్లు అటు లయన్స్ ప్రతినిధులకు ఇటు గ్రామస్తులకు అలాగే సోషల్ మీడియాలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పెట్టుకోవడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జూన్ 9వ తేదీన జరిగిన కార్యక్రమాన్ని తిరిగి చేసినట్లు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సేవా దృక్పథంతో నడుస్తున్న లయన్స్ క్లబ్ ఇలాంటి అబద్ధపు ప్రచారం ద్వారా అభాసుపాలవుతుందని గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే మునుముందు ఇలాంటి తప్పుడు సేవలు, ప్రచారం కోసం ఆర్భాటం చేయకుండా నిజమైన సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా లయన్స్ ప్రతినిధులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**జూన్ 9వ తేదీన క్యాంపు నిర్వహించారు**
**పంచాయతీ కార్యదర్శి రంజిత్ సింగ్**

ఈ విషయమై జనంసాక్షి ఆమ్దాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ సింగ్ ను వివరణ కోరగా, గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జూన్ 9వ తేదీన ఉచిత టీబీ, క్యాన్సర్, షుగర్ క్యాంపును నిర్వహించడం జరిగిందన్నారు. అయితే మంగళవారం అనగా జూలై ఒకటో తేదీన అదే క్యాంపును నిర్వహించినట్లు గ్రామానికి చెందిన ఓ లయన్స్ ప్రతినిధి ప్రచారం చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ విషయమై సదరు ప్రతినిధికి చెప్పడం సైతం జరిగిందని పంచాయతీ కార్యదర్శి రంజిత్ సింగ్ స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగించాలని ఆయన కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలయ్యాయ్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 01 (జనం సాక్షి) :** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజు వసూలు చేస్తూ, విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థులకు కావాల్సిన ప్రతిదీ తమ వద్దె కొనే విధంగా ప్రణాళికలు చేసుకొని, పాఠశాలంటేనే ఒక వ్యాపార కేంద్రం అనేలాగా ప్రవర్తిస్తున్నారని, ఇంత జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు మాత్రం తమకేమీ ఎరగదు అన్నట్టు వివరించడం పట్ల ఏఐపీఎస్యూ విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేగరి సాయి కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పిల్లలను తమ వద్ద చేర్పిస్తటైతే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామంటూనే సరియైన అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతంతో చేర్చుకొని, పాఠశాలను నడుపుతున్నారని, కొందరైతే విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం ఏసీ బస్సులు అంటూ బస్సు అద్దాలకు రంధ్రాలు పెట్టి నడుపుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాలలు అడుగడుగునా వెలుస్తున్నాయని, అంతేకాకుండా కొన్ని పాఠశాలలు తమ ర్యాంకుల కొరకు విద్యార్థులపై ఒత్తిడి తేవడంతో అనేకమంది విద్యార్థులు ఒత్తిడి తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షలు చెల్లిస్తున్నప్పటికీ ప్రత్యేకంగా ట్యూషన్లు చెప్పించాలని, ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు పాఠశాలల యాజమాన్యాలు ఆంక్షలు వేస్తున్నారని, కాబట్టి ఒకసారి తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. పాఠశాలంటే కేవలం ప్రైవేట్ పాఠశాలనే కాకుండా ప్రభుత్వ పాఠశాలలు కూడా అద్భుతమైన విద్యా బోధనను అందించగలవని ప్రజలు తెలుసుకొని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా తాము కాస్తో కూస్తో కూడబెట్టి అదే డబ్బును తమ పిల్లల ఉన్నత విద్యకు,వారి భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యతోపాటు క్రీడల్లోనూ, సాంస్కృతిక సాహిత్య రంగాలలో ప్రతిభ కనబరిచే విద్యార్థులు లేకపోలేదని, దానితోపాటు ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పథకం అమలుపరుస్తున్నదని, అంతేకాకుండా కావాల్సిన క్రీడా సామాగ్రి మరియు తమ పరిశోధనకు అవసరమైన ల్యాబ్స్, కంప్యూటర్స్, లైబ్రరీ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నదని, కాబట్టి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గడపగడపకు తిరిగి బడి బిబాట కార్యక్రమాన్ని చేపట్టి తల్లిదండ్రులకు ప్రభుత్వం పిల్లల భవిష్యత్తు కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని తల్లిదండ్రులకు వివరించి వారి మనసులను మార్చే విధంగా ప్రభుత్వ విధివిధానాలు ఉండాలన్నారు.





# తహశీల్దార్ ఎదుట దాబా యజమానుల బైండోవర్..

**మద్యం సేవించడానికి అనుమతిస్తే కఠిన చర్యలు: ఎస్సై మహేందర్**

**పెద్ద కొడప్గల్ జూలై 01 (జనంసాక్షి):** దాబాలలో మద్యం అమ్మిన, త్రాగడానికి అనుమతి ఇచ్చిన కఠిన చర్యలు తప్పవని పెద్ద కొడప్గల్ ఎస్సై మహేందర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని డాబా యజమానులను తహశీల్దార్ దశరథ్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... దాబాలలో, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని, మద్యం సేవించి వాహనం నడిపినచో చట్ట ప్రకారం కేసులు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.



# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల బ్యూరో, జులై 1,(జనం సాక్షి)

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**బోధన్, జూలై 1 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ఆరో వార్డులో నిర్మాణాలు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. పథకానికి అనుగుణంగా మంజూరైన ఇళ్ల నిర్మాణ స్థితిని సబ్ కలెక్టర్ గారు స్వయంగా పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. నిర్మాణ పనుల పురోగతి, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. అలాగే, పథకంలోని నిధుల విడుదల విధానం గురించి స్పష్టంగా వివరించి, నిర్మాణం ప్రతి దశ పూర్తయిన తర్వాత సంబంధిత మార్గదర్శకాల ప్రకారం మంజూరైన మొత్తం దశలవారీగా విడుదల చేయబడుతుందని లబ్ధిదారులకు తెలియజేశారు. ఆయన వెంట ఇరిగేషన్ ఏఈ, సంబంధిత అధికారులు ఉన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న నవోదయ విద్యాలయ బిల్డింగ్ ను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, జులై 1,(జనం సాక్షి)

మంగళవారం నాడు జగిత్యాల జిల్లాలోని కోరుట్ల లో నూతనంగా నిర్మిస్తున్న నవోదయ విద్యాలయ భవనము పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో నవోదయ విశ్వవిద్యాలయం భావన పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి అధికారులకు ఆదేశించారు.కలర్, ఎలక్ట్రిసిటీ, వాటర్, డోర్స్ వేగవంతంగా పూర్తి చేయాలని పూర్తి చేసిన వెంటనే నవోదయ స్కూల్ యాజమాన్యం కు అప్పగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ

**గంభీరావుపేట జూలై 1( జనంసాక్షి):** తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు, పోలీసుల వివరాల ప్రకారం గంభీరావుపేట గ్రామంలో శ్రీరామ గ్రామ సంఘం ను లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి ఇల్లు అద్దెకు తీసుకుని సంఘం సభ్యులు నిర్వహిస్తున్నారు జూన్ 30 తారీఖున ఉదయం 10 గంటలకు వచ్చి ఎదా 6 గంటలకు ఆఫీస్ కి తాళం వేసి ఇంటికి వెళ్ళినారు,తిరిగి, మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు ఆఫీసుకు వచ్చి చూసేసరికి ఆఫీస్ తాళం పగలగొట్టి ఉన్నది లోపలి వెళ్లి చూడగా వస్తువులు చిందర వందరంగా పడి ఉన్నాయి. లోపల ఉన్న బీరువాలో వస్తువులను కిందపడేశారు, కానీ ఎలాంటి విలువైన వస్తువులు పోలేవు ,ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో ఆఫీస్ తలుపులు పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించారు అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై ఎన్ రమాకాంత్ తెలిపారు.

## సమాజంలో వైద్యుల పాత్రల ప్రాముఖ్యము

- దేవ మల్లయ్య లయన్స్ క్లబ్ అధ్యక్షులు



**మల్లాపూర్,జులై 01(జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా మల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మండల వైద్యాధికారిని వాహిని రావుకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేవ మల్లయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసమాజంలో వైద్యుల పాత్రల ప్రాముఖ్యతను గుర్తించి, అభినందించడానికి భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న మని వివరించారు. అలాగే ఇది వైద్యులు రోగి సంరక్షణలో అందించే ప్రాముఖ్యత, ముఖ్యమైన పాత్రలు మరియు బాధ్యతలను సాధారణ ప్రజలు తెలుసుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ ప్రత్యేక రోజున, ప్రతి భారతీయుడు తమ దేశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తమ జీవితాలను అంకితం చేసే నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులను కలిగి ఉన్నందుకు గర్వపడాలి మరియు వైద్య అత్యవసర పరిస్థితుల్లో వారి ప్రయత్నాలు మరియు సహకారాలకు కృతజ్ఞతతో ఉండాలి అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉమా, రామ్మోహన్, శ్రీనివాస్, మాజీ లైయాన్స్ క్లబ్ అధ్యక్షులు, రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, ముత్యాల రమేష్ పుప్పాల మహేష్ మోర సతీష్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించిన ఎమ్మెల్యే



**బోధన్, జూలై 1 ( జనంసాక్షి ) :** సాలూర మండలంకు సంబంధం చిన కళ్యాణ లక్ష్మి చెక్కులను మం గళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శ న్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారుల కు అందించారు. మండలంలోని 21 మంది లబ్ధిదారులకు లక్ష ఒక్క వెయ్యి పదహారు రూపాయల చొప్పున ఎమ్మె ల్యే సుదర్శన్ రెడ్డి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సాలూర మండల తహశీల్దార్ శశిభూషణ్, సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతి అడ్మిషన్స్ స్టేట్

## పోటీలకు సాతారం విద్యార్థులు ఎంపిక



**మల్లాపూర్ జూలై01(జనంసాక్షి) :** మండలంలోని ప్రాథమిక పాఠశాల సాతారం నుండి ముగ్గురు విద్యార్థులు మైదం రిశ్వంత్ వర్మ, గోగుల కృతిక, జంబూక దీక్షితలు నాలుగవ తరగతి ప్రవేశం కోసం మండల, జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొంది రాష్ట్ర పోటలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులను మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి అభినందిస్తూ పోటీలో గెలుపొంది మండలా నికి, గ్రామానికి పేరు తీసుకురావా లన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్, ఉపాధ్యాయులు అపర్ణ, రాజ్యలక్ష్మి, దీపక్, రేవతి, రవళి, పాల్గొన్నారు.

# బోధన్ రాజకీయాల్లో ఒక కొత్త చరిత్ర

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు



**బోధన్, జూలై 1 ( జనంసాక్షి ) :** బోధన్ రాజకీయాల్లో ఒక కొత్త చరిత్ర సృష్టించబడింది. బోధన్ పట్టణంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది మొహమ్మద్ అబిద్ అహ్మద్ సూఫీతో పాటు ఆయన కుమారుడు ముదస్సర్ లు మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు 50 మందికి పైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. మహ్మద్ అబిద్ అహ్మద్ సూఫీ గురించి చెప్పుకుంటే, ఆయన్ను రాజకీయాల్లోనే కాదు, సామాజిక, విద్యా, మత రంగాల్లో కూడా చురుకైన పాత్రధారిగా చెప్పవచ్చు. ఆయన దారుల్ ఉలూమ్ హై స్కూల్ కమిటీ, ఆధునిక ఈద్గాహ్ కమిటీ మరియు మస్జిద్ మదనీకి సంబంధించి సమాజానికి నిరంతర సేవలు అందించారు. ఎంఐఎం, తెలుగుదేశం పార్టీలలో సేవలందించి కొన్ని సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన మహమ్మద్ అబిద్ అహ్మద్ సూఫీ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగిన విషయం ప్రతీ ఒక్కరికి తెలిసిందే. కానీ నేడు ఆయన కాంగ్రెస్‌లో చేరడం బోధన్ రాజకీయ దిశకు ఒక కొత్త కోణాన్ని తీసుకువస్తుందని చెప్పవచ్చు. రాజకీయ విశ్లేషకుల ప్రకారం ఈ పరిణామం రానున్న మున్సిపల్, అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అంశంగా నిలుస్తుందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. ఆయనతో పాటు సత్తార్, నిజాంపటేల్, గౌస్ నగర్‌కు చెందిన ఫిరోజ్, శర్బతికెనాల్ కు చెందిన ఇలియాస్ పటేల్, రెంజల్ బేస్ కు చెందిన తాహెర్ తదితర యువ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాషా మోయుద్దీన్, శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ హరి కాల్వరి, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, అంకు సంధ్య దాము, యూత్ కాంగ్రెస్ నాయకులు తలారి నవీన్, ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బిల్ల రామ్మోహన్ ఉన్నారు.

# ఇసుక కొరత తీర్చాలి




**సిరిసిల్ల టౌన్ జూలై 1 (జనంసాక్షి) :** ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఇసుక, ముడి సరుకుల ధరల్ని ప్రభుత్వం నియంత్రించాలని సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ డిమాండ్ చేశారు. సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో ఇసుక కొరత తీర్చాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ మాట్లాడుతూ గత 15 రోజులుగా సిరిసిల్ల పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు, ప్రైవేట్ ఇంటి నిర్మాణాలకు ఇసుక అనుమతులు లేకపోవడంతో ఇండ్ల నిర్మాణాలు ఆగిపోయాయని, ప్రభుత్వ పనులకు ఇస్తున్న ఇసుక బ్లాక్ లో నాలుగు వేల నుండి 5 వేలకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్లకు 10 ట్రాక్టర్ల ఇసుక మాత్రమే ఇస్తామని చెబుతున్నారు కానీ సిరిసిల్ల పట్టణంలో నల్ల రేగడి భూములు అయినందున పుటింగులకే పది ట్రిప్పుల ఇసుక సరిపోని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం మరొక్కసారి ఆలోచించి ఇసుక ట్రిప్పుల సంఖ్య పెంచాలని, అలాగే ప్రైవేట్ ఇంటి నిర్మాణాలకు కూడా ప్రతిరోజు ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని. దీంతోపట్టణంలోని పేద ప్రజల పైన అదనపు భారాన్ని తగ్గించినట్టు అవుతుందన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇతర ముడి సరుకుల ధరల్ని కూడా నియంత్రించాలని ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మైనింగ్ అధికారులు దాడులను ఆపాలన్నారు. పేదల ఇంటి నిర్మాణాలకు అలాగే ప్రయివేట్ ఇంటి నిర్మాణదారులకు ఇబ్బందులు లేకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరారు. సిపిఎంసిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, ఎగుమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, శ్రీరామ్ రమేష్ చంద్ర, సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపెల్లి రాజమల్లు, రాపెల్లి రమేష్, నక్క దేవదాస్, జిందం కమలాకర్, బెజగం సురేష్, సిరిమల్ల సత్యం, కోల శ్రీనివాస్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు, పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ గొప్ప విశిష్టతను కలిగి ఉంది

- డిఎల్పిఓ సురేందర్





**నాగిరెడ్డిపేట్,జులై 1 (జనంసాక్షి) :** మండలంలోని గోపాలపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించడానికి,నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి మరియు వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేయాలని ఎల్లారెడ్డి డివిల్పిఓ,ప్రత్యేక అధికారి సురేందర్ సూచించారు.మంగళవారం గోపాల్పేట్ మోడల్ స్కూల్లో కొత్తగా చేరిన ఆరో తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన స్వాగత విందుకు హాజరయ్యారు.ఆరో తరగతి విద్యార్థులకు స్వాగత విందును నిర్వహించాలనే వినూత్న ఆలోచనకు ప్రిన్సిపాల్ రాంప్రసాద్‌ను డివిల్పిఓ సురేందర్ అభినందించారు.అనంతరం ఎంపీడీఓ ప్రభాకర్ చారి స్వాగత విందు సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.పరిపూర్ణ ప్రణాళిక మరియు పరిశ్రమ ద్వారా విజయం సాధించాలని విద్యార్థులందరినీ ప్రోత్సహించారు.ఇంత అద్భుతమైన కార్యక్రమంలో తాను ఎప్పుడూ పాల్గొనలేదని పేర్కొన్నారు.గోపాలపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ నేతృత్వంలోని మొత్తం బృందం కృషిని నాగిరెడ్డిపేట ఎంఈఓ భాస్కర్ రెడ్డి ప్రశంసించారు.పాఠశాల ఉపాధ్యాయుల బృందం సమిష్టి కృషితో పాఠశాల మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.6వ తరగతి విద్యార్థులను స్వాగతించడానికి 6 నుండి ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను 6వ తరగతి విద్యార్థుల కోసం ప్రిన్స్ ఆఫ్ ది ఇయర్ మరియు ప్రిన్సెస్ ఆఫ్ ది ఇయర్ 2025-26ను గుర్తించడానికి ఒక పోటీ నిర్వహించబడింది. తంజుమ్ముల్ ది ప్రిన్సెస్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు.మరియు అప్సాన్ సామి ది ప్రిన్స్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్య దినోత్సవ వేడుకలు

## డాక్టర్స్‌ని సన్మానించిన పలువురు



**యైటింక్లయిన్ కాలనీ జూలై 01 (జనంసాక్షి)** ఈవీఎస్ ఎన్‌జీఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ ఘనంగా సన్మానం చేశారు. ఈవీఎస్ చైర్మన్ ఇరికి మహేష్ మాట్లాడుతూ... జీవితంలో ప్రతి ఒక్కరికీ ఎప్పుడో ఒకప్పుడు వైద్యుల అవసరం వస్తుందని, చిన్న జ్వరం నుంచి పెద్ద శాస్త్ర చికిత్స వరకు ఏదో ఒక దశలో మన పాణాలను కాపాడే వ్యక్తిగా వైద్యులు నిలుస్తారన్నారు. అలాంటి మనోహరమైన బాధ్యతతో కూడిన వృత్తిని చేపట్టిన వారికి కృతజ్ఞత చెప్పాలిన అవసరం మనందరికి వుంది. అందుకే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 01న "డాక్టర్ డే " జరుపుకుంటారు. డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ ఆయన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వైద్యులుగా పేరు పొందిన వారు, వైద్యులు అంటే ప్రాణం పోసిన దేవుడి తరువాత ప్రాణం నిలిపే వారిగా సమాజం చూసిందన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు మాడిపల్లి సాగర్, రవిగౌడ్, బిక్షపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**శ్రీవాణీ ఉన్నత పాఠశాలలో....**

పట్టణములోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో, సింగరేణి ఆసుపత్రిలో డాక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్‌కుమార్ పలువురి డాక్టర్స్‌ని సన్మానించి అభినందనలు తెలిపారు. పాఠశాలలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ద్వారా సమాజంలో వైద్యుల గొప్పతనాన్ని వివరించారని తెలిపారు. వైద్య వృత్తి అంటనే నిరంతరం కృషి చేస్తారని వారే నిజమైన హిరోలని వారు చేసే సేవలు గొప్పవని కొనియాడారు. సన్మాగ్రహితలు డాక్టర్ మహిపాల్, డా॥ చంద్రశేఖర్, డా॥ పి. ఆది నారాయణ, డా॥ దుర్గాశివప్రసాద్, డా॥ శంకర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గూళ్ల మానస, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బచపన్ పాఠశాలలో జాతీయ వైద్య దినోత్సవం పట్టణములోని బచపన్ పాఠశాలలో చిన్నారులు వైద్యుల వేషాధారాణలతో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో వైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆనంతరం హెచ్‌ఎం సుధారాణి మాట్లాడుతూ.....డాక్టర్లను స్పూర్తిగా తీసుకుని చిన్నారులు కూడా ఉన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. చిన్నారులు చిన్ననాటి నుండే ఒక క్రమశిక్షణతో చదివి డాక్టర్స్‌గా, ఇంజనీర్లుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. చిన్నారులు వైద్యుల వేషాధారణలో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సనీమా బేగం, కావ్య, శృతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హరిక, మాధవీ, అనుషా, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## డోజర్ సెక్షన్ ఉద్యోగులను అభినందించిన జీఎం

యైటింక్లయిన్ కాలనీ జూలై 01 (జనంసాక్షి) :

సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3 ప్రాజెక్ట్ ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడంలో కృషి చేసిన డోజర్ సెక్షన్ ఉద్యోగులను, అధికారులను ఏరియా జీఎం బండి వెంకటయ్య అభినందించారు. 100శాతం డోజర్లను అందుబాటులో ఉంచి ఓసిపి-3 ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తి కి ఎలాంటి ఆటంకం లేకుండా చేసిన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఓసిపి-3 ప్రాజెక్ట్ సింగరేణిలోనే ఉత్పత్తిలో మొదటి స్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నారు. ఇదే స్పూర్తి ముందు ముందు కొనసాగించాలని, ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే బొగ్గు ఉత్పత్తితోపాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతను పెంచుకుని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలన్నారు. సంస్థకు బొగ్గు ఉత్పత్తే కాకుండా రక్షణ ప్రదానమైనదని, కోట్ల విలువ చేసే యంత్రాలు మీకు అందిస్తున్న వాటిని జాగ్రత్తతో రక్షణ సూత్రాలు పాటిస్తూ వినియోగించుకోవాలని, తద్వారా ఉద్యోగులకు, సంస్థకు నష్టం వాటిల్లకుండా ఉంటుందన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో బాగంగా డోజర్ సెక్షన్ ఆవరణలో ఇతర అధికారులు మొక్కలు నాటరు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్‌ఓటుజీఎం మాలోత్ రాముడు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు, డిజిఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం(ఐఇడి) మురళీకృష్ణ, బేస్ వర్క్‌షాప్ ఇంచార్జ్ రాజశేఖర్, డోజర్ సెక్షన్ ఇంజినీర్ శివ కోటయ్య, పర్యావరణ అధికారి వేణు కుమార్, ఇతర నాయకులు కుమారస్వామి, అక్రమ్, అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**-ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి**

**-గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**యైటింక్లయిన్ కాలనీ జూలై 01 (జనంసాక్షి) :**

కేంద్రంలోని కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషిభవన్‌లో జరిగిన గేట్ మీటింగులో ఐక్య సంఘాల నాయకులు ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి అక్రమ్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు టీ. రాజా రెడ్డి, టీబీజీకెఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్‌లతో కలిసి మాట్లాడారు. స్వాతంత్రం రాక పూర్వం నుండి దేశంలోని కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు చేసి, ఎందరో నాయకులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక అనుకూల 44 చట్టాలను తీసివేసి కేంద్రంలోని కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్‌లు తీసుకువచ్చి దేశంలోని బడా పారిశ్రామికవేత్తలకు, మల్టీనేషన్ కంపెనీలకు దేశంలోని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చాలని చూస్తున్న దానికి నిరసనగా జూలై 9 న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో భాగంగా సింగరేణిలో కార్మిక వర్గం ఐక్యంగా నిలబడి సమ్మెను విజయవంతం చేయాలని కోరడం జరిగినది. కార్మికులు నేడు అనుభవిస్తున్న హక్కులు ఏవైతే ఉన్నవో ఇండస్ట్రియల్ ట్రిబునల్ యాక్ట్, వేజెస్ యాక్ట్, బోనస్ యాక్ట్, కాంపెన్సేషన్ యాక్ట్, కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే చట్టం, కార్మిక సమస్యలపై సమ్మె చేసే హక్కుఇలా మనము అనుభవిస్తున్న హక్కులను చట్టాలను తీసివేసి కొత్తగా నాలుగు కోడ్ లను తీసుకురావడాన్ని కార్మిక వర్గం ముక్తకంఠంతో ఖండిస్తూ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని తద్వారా కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరడం జరిగినది. అలాగే సింగరేణిలో జరుగుచున్న ప్రయివేటీకరనను ఆపివేయాలని కోరడం జరిగినది. బాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్ అధ్యక్షతన గేట్ మీటింగులో నాయకులు ఎల్. ప్రకాష్, బీ. శ్యాంసన్, వైవీ రావు, కే.రాజరత్నం, రాంచందర్, బీ. అన్నారావు, రవికుమార్, మహేందర్, రవీందర్, సాగర్, కుమారస్వామి, కొత్త సత్యనారాయణ రెడ్డి, ఐరెడ్డి సంపత్ రెడ్డి, రవిందర్, కుంట ప్రవీణ్ కుమార్, వెంకన్న, ఐలి శ్రీనివాస్, మామిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వాన్ని చాటిన ఓసిపి-3 క్లరికల్ స్టాఫ్

**యైటింక్లయిన్ కాలనీ జూలై 01 (జనంసాక్షి) :**

గత కొద్ది రోజులుగా ఓసిపి-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ డ్రైవర్‌గా పని చేస్తున్నటువంటి మెడగొన శ్రీనివాస్‌కు బైక్ యాక్సిడెంట్ జరగడం వల్ల హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. శ్రీనివాస్ వైద్య ఖర్చుల కొరకు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నందున దృష్ట్యా కాంట్రాక్టు డ్రైవర్ శ్రీనివాస్ కుటుంబానికి చేయూతనందించాలనే ఉద్దేశ్యంతో తమకు తోచిన విధంగా జమ చేసిన డబ్బులను మంగళవారం ఓసీపీ-3 ఆఫీస్ సూపరిండెండెంట్ నామిని రమేష్, స్టాఫ్ చేతుల మీదుగా 56వేల రూపాయల ఆర్థిక సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తనకు చేయూతనందించిన క్లరికల్ స్టాఫ్‌కి, తోటి కాంట్రాక్టు డ్రైవర్లకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాంబమూర్తి, పాషా, కనకరాజు, రాము, శ్రవణ్, సంతోష్,శంకర్, వినోద తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లను సన్మానించిన విద్యా-లక్ష్మణ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**

జాతీయ డాక్టర్స్-డే సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ ఆదేశానుసారంగా డాక్టర్స్-డేను గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్న పలువురు ప్రైవేటు,ప్రభుత్వ వైద్యులను 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్య -లక్ష్మణ్ గౌడ్ సన్మానించారు.పవిత్ర వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదు..ప్రజల ప్రాణాలను కాపాడే ప్రాణదాతలని లక్ష్మణ్ అన్నారు అవిశ్రాంత కృషి..త్యాగం.. అంకితభావంతో ఆరోగ్య సంరక్షణ అందించే డాక్టర్ల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బతికించే మహాశక్తిగా భావించి ప్రజలకు సేవ చేస్తున్న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని లక్ష్మీనగర్ 48వ డివిజన్ పరిధిలో వైద్య సేవలు అందిస్తున్న రామగుండం మాజీ మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, పలువురు వైద్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## కెమికల్ ఫ్యాక్టరీలో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేసీయా ఇవ్వాలి

**-నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కెమికల్ ఫ్యాక్టరీని సీజ్ చేయాలి -ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ**

యైటింక్లయిన్ కాలనీ జూలై 01 (జనంసాక్షి) : సంగారెడ్డి జిల్లా పాశ మైలారంలో భవనం కూలి 37మంది కార్మికులు మరణించారు మరి కొంత మంది కార్మికులు క్షతగాత్రులైనారు దీనికంతటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని అట్టి ఫ్యాక్టరీ పై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా పరిధిలోని 8వ కాలనీలో నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలోని సీగాసి కెమికల్ ఫ్యాక్టరీ లో 37 మంది కార్మికులు మరణించారు దీనికి ప్రధాన కారణం ఆ ఫ్యాక్టరీ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన 37 మంది కార్మికులు మరి కొంతమంది కార్మికుల క్షతగతులు కావడానికి ప్రధాన కారణం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని వారినీ ఆర్థికంగా ఆదుకోవాలని ప్రమాదానికి కారణమైన సిగాసి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ నరేష్, బి. అశోక్, జిల్లా నాయకులు ఐ. రాజేశం, ఎం. కొమరయ్య, కాంపెల్లి మల్లేశం, ఈ లింగయ్య, ఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టీపీసీ-రామగుండం కృత్రిమ మేధస్సుపై కమ్యూనికేషన్ వర్క్‌షాప్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఎన్టీపీసీ–రామగుండం ఒక మార్గదర్శక చొరవలో మిలీనియం హాల్‌లో కృత్రిమ మేధస్సు (ఏఐ) టెక్నాలజీపై మొట్టమొదటి కమ్యూనికేషన్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది.ఈ వర్క్‌షాప్‌ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం అండ్ తెలంగాణ) చందన్‌కుమార్ సమంత నాయకత్వంలో నిర్వహించారు. ప్రముఖఅతిథిగా కిరుబా శంకర్ వ్యవస్థాపకుడు, సోషల్ మీడియా కన్సల్టెంట్, ప్రొఫెషనల్ స్పీకర్, 5 పుస్తకాల రచయిత, డిజిటల్ మార్కెటింగ్ ప్రొఫెసర్, పాడ్‌కాస్టర్..సేంద్రీయ రైతు పాల్గొన్నారు. 24 సంవత్సరాలకుపైగా అనుభవంతో..21 దేశాలలో 700 కంటే ఎక్కువ ప్రసంగాలు చేసిన కిరుబా శంకర్ ప్రొఫెషనల్ కమ్యూనికేషన్..డిజిటల్ వ్యూహాలలో పరివర్తన ప్రభావంపై లోతైన అంతర్దృష్టులను పంచుకున్నారు.కార్యాలయ సామర్థ్యం, కమ్యూని కేషన్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అవకాశం ఉన్న వినూత్న డిజిటల్ సాధనాలు, ఆధారిత యాప్‌లకు పాల్గొనేవారు ఆచరణాత్మక అనుభవం పొందారు.వర్క్‌షాప్ ఒక సన్మాన కార్యక్రమంతో ముగిసింది,బిజోయ్‌కుమార్ సిక్దార్ (ఆపరేషన్స్) మనోజ్ ఝా, విభాగం అంతర్గత బ్రాండింగ్..కమ్యూనికేషన్ చొరవలకు నిరంతరం దోహదపడిన ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేశారు.ఇందులో వాణి (ఇన్–హౌస్ మాసపత్రిక)కు సహకారులు, వివిధ అంతర్గత ప్రచారాలలో పాల్గొన్నవారు ఉన్నారు.ఎన్టీపీసీ–రామగుండం సాంకేతికత ఆధారిత అభ్యాసం, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను సమగ్రపరచడం ద్వారా ఆవిష్కరణ,ఉద్యోగుల అభివృద్ధికి తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువా నూతన కమిటీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
వివిధ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం జూలై 1 నుంచి ప్రారంభమయ్యే లయనిస్టిక్ ఇయర్ కోసం కొత్త పీఎస్‌టీ టీమ్‌ను ఎన్నుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అధ్యక్షులుగా లయన్ బీనాసింగ్, కార్యదర్శిగా లయన్ శశికళ, ట్రెజరర్‌గా లయన్ భవాని కొత్తగా బాధ్యతలు స్వీకరించారు.అదేవిధంగా జోన్ చైర్‌పర్సన్‌గా లయన్ సునీత మంగళవారం నుండి బాధ్యతలు చేపట్టి ఈ ఏడాది మూడు క్లబ్‌లకు సేవలు అందించనున్నారు.సేవా కార్యక్రమాలు డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం, పోస్టల్ డే సందర్భంగా పోస్టుమాన్‌లను గౌరవించడం, చార్టెడ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా సన్మానం,లయన్స్ ఇంటర్నేషనల్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ ఫ్లాగ్ ఆవిష్కరణ, ర్యాలీ నిర్వహణ, డిస్ట్రిక్ట్ స్థాయిలో లభించిన అవార్డులు బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ క్లబ్ సర్వీస్ అవార్డు, బెస్ట్ హ్యూమానిటీ సర్వీస్ అవార్డు,బెస్ట్ హంగర్ రిలీఫ్ అవార్డు, బెస్ట్ అవేర్నెస్ అవార్డు,ఉమెన్ ఎంపవర్మెంట్ అవార్డు..ఈ సందర్భంగా మగువను ప్రారంభించిన చార్టర్ ప్రెసిడెంట్ లయన్ సోమరపు లావణ్య అవేర్నెస్ కార్యక్రమాలు ముందుకు నడిపిస్తున్న డాక్టర్ లక్ష్మివాణి, ఉమెన్ ఎంపవర్మెంట్‌లో సహకరించిన లయన్ శశికళను జోన్ చైర్‌పర్సన్ లయన్ సునీత ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ విజయానికి కారణమైన మగువా టీమ్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.





## మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి..

### - స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ.700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించబోతుండడాన్ని పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం, రామగుండం కార్పోరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం.మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్‌కుమార్, శ్రీరామోజు సత్య నారాయణ, కట్ట శ్రీధరా చారి, గడ్డం వెంకటేశ్వర్లు, విజయగిరి సదానందం, విజ య గిరి ప్రసాద్, బొజ్జ పురుషోత్తం, శ్రీరామోజు జగన్, గాలి పెల్లి రమేష్, ముత్తా రం రమేష్, ఉప్పుల విష్ణు, సద్దనపు రవి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 'ఖని'లో డాక్టర్స్-డే.. రామగుండం ఎమ్మెల్యే డాక్టర్లకు సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్స్–డేను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్‌ఠాకూర్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ,ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లతో కలిసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలను గౌరవిస్తూ ప్రతి ఒక్క డాక్టర్‌ను శాలువాతో సత్కరించి గిఫ్టులు అందించారు.వైద్య వృత్తి అనేది ఒక నిరంతర సేవా మార్గమని, మానవ త్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత అని ఎమ్మెల్యే తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, వైద్య శాఖ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు. డాక్టర్లు ఈ సన్మానాన్ని గుర్తుగా భావిస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## కార్మికుల సంక్షేమం మరచిన ఆర్‌జీ-1 యాజమాన్యం..

- కార్మిక వాడల్లో వెలగని వీధిదీపాలు..
- బీఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
గత కొన్ని రోజులుగా సింగరేణి ఆర్‌జీ–1ఏరియాలో కార్మికులు విధులకు వెళ్లే దారిలో..కార్మికుల ఇళ్ల ముందు వీధిదీపాలు కొన్ని వెలగడం లేదని, ముఖ్యంగా సెక్టర్–2లో కార్మిక వాడలలో ఇళ్ల ముందు చీకటిగా ఉండడంతో దొంగలుపడే అవకాశం ఉందని బీఎంఎస్ ఆర్‌జీ–1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ తెలిపారు.కార్మికుడు విధులకు వెళ్లే దారిలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, అలాగే అర్ధరాత్రి కరెంట్‌పోతే ఎవరూ స్పందించడం లేదని కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయని పేర్కొన్నారు.రామగుండం ఏరియా–1లో కార్మికులు వెళ్లే దారిలో కార్మిక వాడలలో ఇళ్ల ముందు అంధకారన్ని తీర్చేందుకు ఆర్‌జీ–1 యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, ప్రతీపోల్‌కు లైట్ పునరుద్ధరణ చేయాలని, అలాగే నైట్‌షిఫ్ట్ ఎలక్ట్రిషన్ టీంను అందుబాటులో ఉంచాలని, కరెంట్ కంప్లీట్ సంబంధించిన ఫోన్ నెంబర్ కార్మిక వాడల్లో విరివిగా ప్రచారం చేయాలని (ఎస్‌సీఎంకేఎస్ బీఎంఎస్–1 వైస్ ప్రెసిడెంట్ కర్రావుల మహేష్ కార్మిక కుటుంబాల పక్షాన డిమాండ్ చేశారు.

## ఆర్‌ఎఫ్‌సీఎల్ హెడ్‌గా రాజీవ్‌ఖుల్బే బాధ్యతలు స్వీకరణ..




**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) యూనిట్ హెడ్‌గా రాజీవ్‌ఖుల్బే అధికారికంగా బాధ్యతలు స్వీకరిం చారు. హార్కోర్ట్ బట్లర్ టెక్నలాజికల్ ఇనిస్టిట్యూట్ (హెచ్‌బీటీఐ), కాన్పూర్ నుండి బి.టెక్ (కెమికల్ టెక్నాలజీ), ఐజీఎన్‌ఓయూ న్యూఢిల్లీ నుండి ఎంబిఏ (హ్యూమన్ రిసోర్సెస్) పూర్తి చేసిన ఖుల్బే. సుమారు మూడు దశాబ్దాలకుపైగా ఎరువుల రంగంలో విశిష్టమైన అనుభవాన్ని కలిగి ఉన్నారు.ఆయన తన కెరీర్‌ను 1988లో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్‌ఎఫ్‌ఎల్) లో మేనేజ్మెంట్ ట్రైనీగా ప్రారంభించారు.అప్పటి నుంచి ఉత్పత్తి, సాంకేతిక సేవలు..మానవ వనరుల శాఖలలో అనేక నాయకత్వ పదవులు నిర్వహించారు. సంక్లిష్టమైన ప్లాంట్ ఆపరేషన్లు..ప్రజా కేంద్రిత అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో తన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఖుల్బే ఆర్‌ఎఫ్‌సీఎల్ నియామకం.. ఆర్‌ఎఫ్‌సీఎల్‌కు వ్యూహాత్మక నాయకత్వం..ఆపరేషనల్ అభివృద్ధిని తీసుకురావడంలో కీలకంగా నిలవనుంది.ఆర్‌ఎఫ్‌సీఎల్ కుటుంబం రాజీవ్ ఖుల్బేను హర్ష పూర్వకంగా స్వాగతిస్తూ.. ఆయన నాయకత్వంలో సంస్థ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే ఆకాంక్షతో ఉంది.

## పదవి విరమణ పొందిన ఆయాలను సన్మానించిన..

### - సిడిపిఓ రౌత్ అలేఖ్య పటేల్..

**రామగుండం, జనంసాక్షి :**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో రామగుండం సెక్టర్ సిడిపిఓ రౌతు అలేఖ్య పటేల్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన అంగన్వాడి ఆయాలను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ అలేఖ్య పటేల్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉందని కావున ఎవరు బాధపడవద్దని పదవి విరమణ అనేది ప్రతి ఒక్కరికి తప్పనిసరని గత కొద్ది సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రాలలోని ప్రీస్కూల్ పిల్లలకుసేవలందించినటువంటి ఆయాలు పదవి విరమణ పొందుతున్నందుకు బాధగా ఉందని అయినా పదవి విరమణ అనేది తప్పదు కావున వారు గత సంవత్సరాల నుండి చేసిన సేవలను స్మరించుకుంటూ వారిని శాలువాలతో చీరలతో సన్మానించడం జరిగింది. అనంతరం బ్రాహ్మణపల్లి అంగన్వాడి కేంద్రం నుండి ఆయా టీచర్ పదవి విరమణ పొందిన సందర్భంగా ఆ కేంద్రానికి నూతనంగా వచ్చినటువంటి టీచర్ కు స్వాగతం పలికి సన్మానం చేయడం జరిగిందని టిడిపి ఓ అలేఖ్య పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల అంగన్వాడి సెక్టర్ సూపర్వైజర్ అంజలి, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు, ప్రీస్కూల్ పిల్లలు, కమిటీ సభ్యులు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

